بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

బదర్ తెలుగు వార పత్రిక Weekly BADAR Qadian Telugu

సంపుటి 6 సంచిక 02

వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

14 జనవరి 2021, 29 జమాది ఉల్ అవ్వల్ 1442 హిజ్రి ఖమ్రి,

14 సులహ్ 1400 హిజ్రి శంసి.


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! (ఆమీన్).

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

یٰۤاَیُّہَا الَّذِیۡنَ اٰمَنُوۡا کُوۡنُوۡا قَوّٰمِیۡنَ بِالۡقِسۡطِ شُہَدَآءَ لِلّٰہِ وَلَوۡ عَلٰۤی اَنۡفُسِکُمۡ اَوِ الۡوَالِدَیۡنِ وَالۡاَقۡرَبِیۡنَ

అనువాదం: ఓ విశ్వాసులారా! మీకు గాని, మీతల్లిదండ్రులకు గాని, మీ బంధుమిత్రులకు గాని విరుద్ధముగా నైనా సాక్ష్యమివ్వ దలిచినచో వరిపూర్ణముగా న్యాయమును పాటింపుడు. (నిసా: 136).

**స్వయముగా ఒక జాతి తన స్థితిని మార్చుకొనుటకు ప్రయత్నించనంత వరకు అల్లాహ్ తాలా ఏజాతి స్థితిని కూడ మార్చదు.**

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

### اُولِی الۡاَمۡرِ పట్ల పూర్తి విధేయత

اَطِیۡعُوا اللّٰہَ وَاَطِیۡعُوا الرَّسُوۡلَ وَاُولِی الۡاَمۡرِ مِنۡکُمۡ

( అన్నిసా: 60) అనే ఆదేశం ఖుర్ఆన్‌లో గలదు. ఇందులో اُولِی الۡاَمۡرِ పట్ల పూర్తి విధేయతను ప్రదర్శించాలని ఎంతో స్పష్టముగా ఉన్నది. ఒకవేళ ఎవరైన నేటి ప్రభుత్వం مِنۡکُمۡ పరిదిలో లేదని భావించినచో అది వారి తప్పదమే అవుతుంది. మనలను వ్యతిరేకించని ఏ ప్రభుత్వమైన మన ప్రభుత్వమే అవుతుంది. ప్రభుత్వం పట్ల విధేయతను ప్రదర్శిస్తూ, దాని ఆదేశాలను పాటించాలని పవిత్ర ఖుర్ఆన్ అంతర్గత సంజ్ఞల ద్వారా నిరూపిత మవుతుంది.

### భాగ్యప్రదమైన మార్గములను అనుసరించ వలెయును.

మంచితనం, ధార్మికతను అలవర్చు కొనుటకు శ్రద్ధ చూపించవలెయును. అదే విధముగా భాగ్యప్రదమైన మార్గములను అనుసరించ వలెయును. అప్పుడే ఏదైన సాధించగలము. అందుకే పవిత్ర ఖుర్ఆన్‌లో అల్లాహ్

اِنَّ اللّٰہَ لَا یُغَیِّرُ مَا بِقَوۡمٍ حَتّٰی یُغَیِّرُوۡا مَا بِاَنۡفُسِہِمۡ

(అర్రాద్: 12) స్వయముగా ఒక జాతి తన స్థితిని మార్చుకొనుటకు ప్రయత్నించనంత వరకు అల్లాహ్ తాలా ఏజాతి స్థితిని కూడ మార్చదు" అని తెల్పినాడు. కావున ప్రజలు దేవుని వైపు తమ దృష్టిని మళ్ళించవలసిన అవసరం ఎంతైన గలదు. నమాజ్‌లు సల్పుచూ, జకాత్‌లు చెల్లించాలి. ఇతరుల హక్కులను హరించడం, దుష్టుల సాన్నిహిత్యంను వీడాలి. కొన్ని సందర్భాలలో ఏదేని పాపము చేసినచో అది ఆ కుటుంబంతో పాటు వారు ఉంటున్న నగరాన్ని కూడ నాశనమగుటకు కారణమవుతుందనేది నిరూపించబడిన సత్యం. కావున చెడులను వీడుము, ఎందుకనగా అవి వినాశనం కారణమగును.

### క్రమం తప్పకుండా నమాజ్‌లను సల్పుము.

దేవుని ఆశ్రయంను పొందుము, క్రమం తప్పకుండా నమాజ్‌లను సల్పుము. కొన్ని సందర్భాలలో ప్రజలు ఒకే సమయపు నమాజ్‌ను సల్పుతుంటారు. నమాజ్‌లలో మన్నింపు లేదు. అవతార పురుషులకే మన్నింపు లభించలేదు. ఒక హదీస్‌లో ఈ విధముగా గలదు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఒక నూతన ముస్లిం బృందం వచ్చింది, వారు నమాజ్‌ల నుండి మన్నింపు కోరినారు. అందుకు హుజూర్ (స) వారితో ఏ ధర్మములో ఆచరణ ఉండదో అది ధర్మమే అనబడదని సమాధానం ఇచ్చారు.

**ఇతడు ధార్మిక సేవ చేసినచో తన సోదరుడి దయా దక్షణ్యాలపై జీవించును అని ఎందుకు ఆలోచిస్తున్నారు. ఇతడు ధార్మిక సేవ చేసినచో అల్లాహ్ తాలా ఇతని సోదరుడి జీవనాధారములో శుభములు, సంవృద్ధిని కల్గించును అని మీరు ఎందుకు ఆలోచించడం లేదు.**

సయ్యదినా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు తాలా అన్‌హు ఈ విధముగా తెలిపారు:

నాకు బాగా గుర్తున్న విషయమేమనగా, హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ రజియల్లాహు తాలా అన్‌హు కాలంలో మీర్ ముహమ్మద్ ఇస్‌హాఖ్ గారి విద్యాభ్యాస సమయం వచ్చినప్పుడు (మీర్ గారు నాకన్న రెండు సంవత్సరాలు 21 నెలలు చిన్నవారు)వారికి ఏ చదువును చదువించాలని క్రీ॥శే॥ మా తాతాగారు హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ రజియల్లాహ్ అన్‌హును సంప్రదించగా వారు రజి ధార్మిక విద్యాభ్యాసంను నేర్పించండి, మీ ఒక కుమారుడికి మీరు ప్రాపంచిక విద్యను నేర్పించారు. కావున ఈ కుమారుడికైన ధార్మిక విద్యను నేర్పించగలరు అని సూచించారు. అందుకు మా తాతా గారు లేదా అమ్మమ ఇరువురిలో ఎవరో ఒకరు అలాగైనచో ఇతడు తన సోదరుడి దయాదాక్షణ్యాలపై జీవించును అని అన్నారు. వారు ఈ విధముగా పలుగానే హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ రజియల్లాహు అన్‌హు వారితో ఇలా అన్నారు: అల్లాహ్ తాలా కొన్ని సందర్భాలలో ఒక వ్యక్తికి మరో వ్యక్తి ద్వారా జీవానధారమును సమకూర్చుతాడు. అలాంటప్పుడు ఇతడు ధార్మిక సేవ చేసినచో తన సోదరుడి దయా దక్షణ్యాలపై జీవించును అని ఎందుకు ఆలోచిస్తున్నారు. ఇతడు ధార్మిక సేవ చేసినచో అల్లావ్ తాలా ఇతని సోదరుడి జీవనాధారములో శుభములు, సంవృద్ధిని కల్గించును అని మీరు ఎందుకు ఆలోచించడం లేదు. ఆ తరువాత వారు హజ్రత్ అబూ హురైరహ్ రజి జీవిత ఘట్టమును గూర్చి వివరించారు.

(రాబోవు సంచికలో)

## ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బోధనలు

### ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దుఆల అద్భుతాలు:

(933) హజ్రత్ అనస్ బిన్ మాలిక్ రజి యల్లాహు తాలా అన్‌హు ఇలా ఉల్లేఖించారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో ఒకసారి కరువు వచ్చింది. ఆ కరువు సమయంలోని ఒక జుమాలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం జుమా ప్రసంగం చేయుచుండగా, ఒక గ్రామీణుడు నిలబడి ఓ రసూలుల్లాహ్! జంతువులు మరణిస్తున్నాయి, భార్య పిల్లలు ఆకలితో అలమడిస్తున్నారు, మీరు మా కోసం అల్లాహ్ తాలాతో దుఆ చేయండి అని విన్నవించుకున్నాడు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ రెండు చేతులను పైకి ఎత్తి దుఆ చేయసాగారు. అప్పటి పరిస్థితి ఎలా ఉన్నదనగా ఆకాశంలో ఎక్కడ కూడ చిన్న పాటి మబ్బులు లేకుండెను. కాని ఎవరి చేతిలో నా ప్రాణాలు ఉన్నవో అట్టి దేవుని ప్రమాణం! రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ చేతులను దుఆల నుండి క్రిందికి దించిన మరుక్షణమే మబ్బులు పర్వతాల వలే పరుగెత్తుకుంటూ రావడం కనిపించాయి. ఆపై వర్షపు ఒక చుక్క రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గడ్డంపై పడిన తరువాత హుజూర్ (స) మెంబర్‌పై నుండి క్రింది దిగారు. మొత్తానికి ఆ రోజు జోరుగా వర్షం కురిసింది, మరుసటి రోజు వర్షం కురిసింది, ఆ తరువాత రోజు కూడ జోరుగా వర్షం కురిసింది, అలా మరుసటి జుమా వరకు కురుస్తూనే ఉన్నది. మరల కథకుడు ఇలా తెలిపారు: మరల ఆ గ్రామీణుడు లేదా మరోక వ్యక్తి లేచి నిలబడి ఓ రసూలుల్లాహ్ ! మా భవనాలు కూలిపోతున్నాయి, జంతువులు నీటిలో మునిగిపోతున్నాయి. మీరు మాకోసం అల్లాహ్ తో దుఆ చేయగలరు అని విన్నవించుకున్నాడు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరల తమ చేతులను ఎత్తి " ఓ అల్లాహ్! మా చుట్టు ప్రక్కల వర్షింపజేయుము, మాపై కాదు." అని దుఆ చేశారు. హుజూర్ (స) తమ చేతులతో ఏ మబ్బు వైపు సైగ చేసినను ఆ మబ్బు వర్షించెది, ఫలితముగా మదీనా ఒక చెరువులాగా మారిపోయింది. ఖినాఅత్ అనే వాగు సుమారు ఒక నెల వరకు ప్రవహిస్తూనే ఉన్నది. ఎటువైపు నుండి ఎవరు వచ్చిన కూడ అధిక వర్షంను గూర్చియే చర్చించేవారు. (బుఖారి)

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

لَا اِلٰهَ اِلَّا اللّٰهُ مُحَمَّدٌ رَّسُوْلُ اللّٰهِ

**హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బహుమాన పోటి:-**

**ప్రతి వ్యతిరేకిని పోటికి పిలిచాము మేము.**

اِنَّ السُّمُوْمَ لَشَرُّ مَا فِي الْعَالَمِ ۞ شَرَّ السُّمُوْمِ عَدَاوَةُ الصُّلَحَاءِ

**ఫాద్రి ఇమాదొద్దీన్ కొరకు 50 రూపాయల బహుమాన పోటి:-**

సయ్యిదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ పుస్తకాలలో అనేక చోట వ్యతిరేకులకు బహుమాన మరియు బహుమానేతర పోటిలకు ఆహ్వానించారు. వారి కొన్ని వైభవోపేతమైన చాలెంజ్‌లను చదివినచో వర్ణణాతీతమైన అనుభూతి కల్గుతుంది. హుజూర్ (అ) ఇలాంటి బహుమాన పోటీలను ప్రకటించుటకు గల ముఖ్య కారణమేమనగా, వ్యతిరేకులపై పూర్తి స్థాయిలో ఆధిక్యతను సాధించాలనుకోవడం. మరియు ఇస్లాం సత్యత పూర్తి స్థాయిలో బహిర్గతపచ్చడం. ఈ క్రమంలోనే హుజూర్ (అ) గారి పుస్తకము బరాహీనే అహ్మదియ్యలోని పుట 434లో ఫాద్రి ఇమాదొద్దీన్‌కు బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీంపై చేసిన ఆరోపణకు సమాధానము ఇస్తూ చేసిన చాలెంజ్‌ను మీ ముందు ప్రస్తవించుతున్నాము.

ఫాద్రి ఇమాదొద్దీన్ ఆరోపణలకు సమాధానము ఇవ్వడానికి ముందుగా ఫాద్రి గారిని గూర్చి సంక్షిప్తముగా మీకు తెలియపర్చాలను కుంటున్నాము. ఫాద్రి ఇమాదొద్దీన్ 1830లో జన్మించాడు. 1900లో సం॥ మృతి చెందాడు. ఇతడు ఖుర్‌ఆన్ మరియు హదీస్‌ను అభ్యసించిన తరువాత, ధార్మిక శాస్త్రవేత్తలు, ధార్మిక సంస్కర్తలు మరియు ఉలమాలనుండి ప్రయోజనాన్ని పొందుతూ, వారి నుండి ఇస్లాం ధర్మమును నేర్చుకొని 36 సంవత్సరాల వయస్సులో అనగా ఏప్రిల్ 29, 1866లో అమృతసర్‌లో ఉన్నటు వంటి రాబర్ట్ క్లార్క్ అనే ఫాద్రి చేతుల మీదుగా క్రైస్తవ ధర్మాన్ని స్వీకరించాడు. ఈ విషయమును గూర్చి ఇమాదొద్దీన్ ఇలా వ్రాసారు: "నేను కేవలం మోక్షం కొరకే నేను క్రైస్తవుడిని అయ్యాను". క్రైస్తవుడిగా మారిన తరువాత ఇస్లాంను వ్యతిరేకిస్తూ, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను దూషించితూ, పవిత్ర ఖుర్‌ఆన్ పై ఆరోపణలు చేయడమునే తన వృత్తిగా ఎంచుకున్నాడు. ఇలాంటి వ్యక్తి మోక్షాన్ని పొందగలడా?. ఫాద్రి ఇమాదొద్దీన్‌ను గూర్చి ఇతరుల అభిప్రాయాలను ఈ క్రింద పేర్కొనడం జరుగుతుంది, వాటిని క్షణ్ణముగా చదవండి.

లక్నోలో ప్రచురించబడుతున్న " శంషుల్ అఖ్బార్" అనే ఒక క్రైస్తవ పత్రికలో అతనిని గూర్చి (అమెరికన్ మిషన్ ప్రెస్, అక్టోబర్ 15, 1875, సంఖ్య15, సంపుటి 7, ఫాద్రి కరేవన్ గారు ఆధ్వర్యంలో ప్రచురించిన ఈ పత్రికలో) ఈ విధముగా ప్రచురించారు:

" నియాజ్ నామా " రచయిత సఫ్దర్ అలీ బహాద్దుర్ మసీహ్ గారు ఎక్స్ట్రా అసిస్టెంట్ కమీష్నర్ సాగర్ జిల్లా, మధ్య భారత దేశస్తులు దూషణలతో నిండియున్న ఇమాదొద్దీన్ రచనలు ద్వేషించబడడమే గాకుండా ఒకవేళ 1857 నాటిని పోలిన తిరుగుబాటు మరల సంభవించినచో అది కేవలం ఇతని (ఇమాదొద్దీన్) దూషణలు, దుర్భాషముల వలనే సంభవించవచ్చును, బయట ఇతనిని నెలకు 15 రూపాయలకు ఎవరు పనికి పెట్టుకోకపోయినా కూడ మిష్నరీలు నెలకు 70 రూపాయల జీతాన్ని, ఒక బంగ్లాను ఇస్తున్నారు. ఆ బంగ్లా పరిసరాలలో పెట్రోలు త్రవ్వకోదలచినను త్రవ్వకోవచ్చును. ఇలాంటి అత్యాశ పరుడిని గూర్చి ఏమి చెప్పగలము అని పేర్కొన్నారు. (నూరుల్ హఖ్, మొదటి భాగం, రూహాని ఖజాయిన్ సంపుటి 8, పుట 141).

సఫ్దర్ అలీ ఆగ్రాలో నివసిస్తున్న సమయంలో ఇమాదొద్దీన్‌కు మంచి మిత్రులు. అక్కడ ఇమాదొద్దీన్ తన పెద్ద సోదరుడైన మౌల్వీ కరీమొద్దీన్ పర్యవేక్షణలో విద్యన్యభసించాడు. 1857 తరువాత మౌల్వీ కరీమొద్దీన్ లాహోర్‌కు వలస వెళ్ళగా ఇమాదొద్దీన్ కూడ లాహోర్‌కు వెళ్ళిపోయాడు. అక్కడ అతనికి సఫ్దర్ అలీ క్రైస్తవుడిగా మారిన విషయం తెలిసింది. ఆ తరువాత కొంత కాలానికి ఇమాదొద్దీన్ కూడ క్రైస్తవుడిగా మారిపోయాడు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పుచున్నారు:

ప్రస్తుతం బ్రిటీష్ ఇండియా కంపెనీలో పని చేస్తున్న అనేక మంది ఫాద్రీలు మన దైవ ప్రవక్త మరియు మన ప్రియతమనాయకులు, దైవ సన్నిహితులైన ఆం హజ్రత్‌సల్లల్లాహు అలైహి వసల్లంను రాత్రింభవళ్ళు దూషించడమునే తమ వృత్తిగా ఎంచుకున్నారు. దూషించుటలో అందరి కంటే ముందుగా ఫాద్రి ఇమాదొద్దీన్ అమృతసరి మొదటి స్థానంలో ఉన్నాడు.

(కితాబుల్ బరియ్యా, రుహాని ఖజాయిన్ సంపుటి 13, పుట 120).

ఇలాంటి ఫాద్రీలందరికి హుజూర్ (అ) తమ పుస్తకం నూరుల్ హఖ్‌లో ఒక గొప్ప సలహాను ఇచ్చారు:

"ఆకలి దప్పికలతో అలమడిస్తున్న ఈ ప్రజలు, తామంతట తాముగా జీవించలేని వీరు, వీరి ఆకలి దప్పికలను తీర్చు ఏర్పాటు చేయలేని ముసల్మానుల వలన, ప్రాపంచిక ఆకాంక్షతో, సిరి సంపదలు, రుచి కరమైన వంటకాల పేరాశతో చర్చీలలో ఏకమైయ్యారు. తమను తాము ఇస్లాం వ్యతిరేకులుగా నిరూపించుకోవడం కోసం పుణ్యపురుషుల నాయకుడైన ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను దూషిస్తున్నారు, చెడు వాక్యలు చేస్తున్నారు, దుర్భాషలాడు చున్నారు. పోకిరిలుగా ఉంటూ తమ మనోవాంచనలను తీర్చుకోవాలని చూస్తున్నారు. వారి పెద్దలు వారిని ఖాళిగా కూర్చొబెట్టారు, ఇలాంటి చెడు వాక్యముల వలన కల్గు పాపముల నుండి అడ్డుకోవడానికి ఎలాంటి ప్రయత్నాలు చేయలేదు. అలాంటి వారికి నా సలహా ఏమిటనగా, సమాజానికి, వారి వృత్తికి అనుగుణమైన సేవాకార్యక్రమాను వారి నుండి తీసుకోవాలి. వారిలో వడ్రంగికి ఉలి, బాడిచా మరియు దూగడ పట్టుటకు ఒక గట్టి దూగడ పరికరాన్ని , మంగలికి కత్తి, కత్తెర..........ఇచ్చినచో ప్రయోజనం ఉండును. అలా ప్రతి వ్యక్తి తనకు వచ్చిన పనిలో నిమగ్నమై పోవును. ఇలాంటి ఏర్పాట్ల వలన వారు అనవసర ముచ్చట్ల నుండి, అసభ్యకరంగా మాట్లాడడం నుండి, పాపపు మాటల నుండి దూరముంటారు. "

(పరిచయం కితాబు నూరుల్ హఖ్, రుహాని ఖజాయిన్ సంపుటి 8, పరిచయకులు హజ్రత్ మౌలానా జలాలొద్దీన్ శంష్ రజి. పుట 7)

ఇమాదొద్దీన్ బప్తిస్మం తీసుకున్న ఫాద్రి రాబర్ట్ క్లర్క్ ఫాద్రి హెన్రి మార్టన్ క్లర్క్ యొక్క తండ్రియే. ఈ హెన్రి మార్టనే ఫాద్రి అబ్దుల్లాహ్ ఆథమ్ మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంల మధ్య అమృత్‌సర్‌లో వాగ్వివాదంను చేయించాడు. కాని ఇతడు రాబర్ట్ క్లర్క్ యొక్క నిజమైన కొడుకు కాదు. కేవలం దత్త పుత్రుడు మాత్రమే. మార్టన్ క్లర్క్ తల్లిదండ్రులు అఫ్ఘానిస్తాన్‌కు చెందిన వారు. ఇమాదొద్దీన్ పూర్వికులు హాన్సి నగరవాసులు. అతని దాదా (తాతా) మౌల్వీ ముహమ్మద్ ఫాజిల్ ఒక సమయంలో హాన్సి నగరాన్ని వీడి పానిపట్ నగరానికి వలస వచ్చాడు. ఇమాదొద్దీన్ క్రైస్తవుడిగా మారడానికి ముందు ఒకానొక కాలంలో అజ్మీర్‌లో ఉన్నటు వంటి జామిఅ మస్జిద్‌లో ఇమాంగా కూడ పని చేశాడు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మహుల్లాహ్ తాలా ఇలా తెలిపారు:

" ఫాద్రి ఇమాదొద్దీన్ గారు ఒకనొక కాలంలో అజ్మీర్‌లో ఉన్నటు వంటి జామిఅ మస్జిద్‌లో ఖతీబ్ (ప్రసంగీకుడి) గా కొనసాగి, తరువాత కాలంలో ఇస్లాంను వీడి క్రైస్తవంను స్వీకరించాడు. ఫలితముగా అతనిలో ఇస్లాం పట్ల ఎంత ఈర్ష పెరిగినదనగా, తదుపరి జీవితమంతయు ఇస్లాంకు వ్యతిరేకముగా పోరాడడం కొరకే జీవితాన్ని అంకితం చేశాడు. "

(సవానే ఫజ్‌లే ఉమర్ రజి, సంపుటి 1, పుట 11).

ఈ సంక్షిప్త పరిచయం తరువాత ఇప్పుడు ఫాద్రి ఇమాదొద్దీన్ ఆరోపణ మరియు అందుకు సమాధానమును హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పదాలలోనే క్రింద పొందుపర్చుతున్నాము. ఫాద్రి ఇమాదొద్దీన్ తన పుస్తకము " హిదాయతుల్ ముస్లిమీన్" లో ఈ విధముగా ఆరోపణ చేశాడు:

" బిస్మిల్లాలో ఉన్నటు వంటి అర్రహ్మా నిర్రహీం అనే పదం విశృత భావజాలన్ని కల్గి లేదు. ఒకవేళ రహీం అర్రహ్మాన్ అని ఉన్నచో ఎంతో విశ్లేషణగా, క్రమబద్ధముగా ఉండేది. ఎందుకనగా దేవునికి ఉన్నటు వంటి రహ్మాన్ అనే పేరు సాధారణ స్థితిలో ఎక్కువగా చూపించు దయను అనుసరించి గలదు. అదే విధముగా రహీం అనే పేరు రహ్మాన్‌కు భిన్నముగా ప్రత్యేక స్థితిలో తక్కువగా చూపించు దయను అనుసరించి గలదు. కావున ఒక వాక్య అందము తక్కువ స్థాయి నుండి ఎక్కువ స్థాయి వైపు పయణించుటలో గలదు కాని ఎక్కువ స్థాయి నుండి తక్కువ స్థాయి వైపు పయణించుటలో లేదు. " (బరాహీనే అహ్మదియ్య, రుహాని ఖజాయిన్ సంపుటి 1, పుట 434, అనుబంధము 11).

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విధముగా సమాధానం ఇచ్చారు: అరబ్‌కు చెందిన పండితులు, వారి గొప్ప గొప్ప కవులు ఆ గ్రంథ వాక్యముల పట్ల తీవ్ర వ్యతిరేకత ఉన్నప్పటికి దాని విశిష్టతను అంగీకరించడమే గాకుండా కఠినాతి కఠినమైన శత్రువులు కూడ ఆ గ్రంథ వాక్యపు వైభవోపేతమైన ఘనతను చూసి చాలా ఆశ్చర్యపోయారు. వారిలో అనేకులైన భాషా వివరణ, విపులీకరణల సిద్ధాంత అవగాహన పరులు, హాస్యప్రాసలో ప్రావీణ్యులు, న్యాయబద్ధులు అందరు ఖుర్‌ఆన్ విధానమును మానవ శక్తులకు అతీతమని భావించి, (10వ పేజిలో చదువుము).

# జుమా ప్రసంగము

ఈ రోజు హజ్రత్ అలీ బిన్ అబూ తాలిబ్ రజి ప్రస్తావనతో ఖులఫాయే రాషిదీన్ ప్రస్తావన పరంపరను ప్రారంభించెదను. హజ్రత్ అలీ రజి తండ్రి పేరు అబూ తాలిబ్, హజ్రత్ అలీ రజి తల్లి పేరు ఫాతిమా, హజ్రత్ అలీ రజి ప్రవక్త (స) ప్రకటనకు 10 సంవత్సరాల పూర్వం జన్మించారు.

"హజ్రత్ అలీ రజి బాల్యంలోనే ఇస్లాంను విశ్వసించారు. ఇస్లాం కొరకు అనేక రకాల ఇబ్బందులను ఎదుర్కొనవలసి వస్తుందని అర్థం చేసుకొనే వారు ఇస్లాంను స్వీకరించారు. చివరికి ఒకవేళ ప్రాణాలను దైవ మార్గంలో అర్పించవలసి వచ్చినచో ప్రాణాలు కూడ అర్పించ వలసి ఉంటుంది అని అర్థం చేసుకున్నారు".

ఒకసారి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హజ్రత్ అలీ రజి కలిసి మక్కాలోని ఒక లోయ ప్రాంతంలో నమాజ్ సల్పుచున్నారు. అనుకోకుండా ఆ లోయ ప్రక్కన నుండే అబూ తాలిబ్ వెళ్ళు చుండెను. అతడు అక్కడే నిలబడి ఎంతో ఆశ్చర్యంతో వారు సల్పుచున్న నమాజ్‌ను పరిశీలించసాగారు. హుజూర్ (స) నమాజ్‌ను పూర్తి చేసిన తరువాత " ఓ నా సోదరుడి కుమారుడా! నీవు అనుసరిస్తున్న ఈ ధర్మం పేరు ఏమిటి?" అని అబూతాలిబ్ అడుగగా, అందుకు హుజూర్ (స) "ఓ పిన్నాన్నా ఇది దేవుని ధర్మం, ఇబ్రాహీం ధర్మం" అని సమాధానం ఇచ్చారు.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రస్థానం చేయుచున్న సందర్భములో హజ్రత్ అలీ రజి హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంగారి హజ్రమి దుప్పటిని కప్పుకొని హుజూర్ (స)పడుకపై పడుకున్నారు. హజ్రత్ అలీ రజి సమీపంలోకి చేరుకోగానే శత్రువులు గుర్తుపట్టి మీ మిత్రుడు ఎక్కడ? అని ప్రశ్నించారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను గూర్చి అడిగి తెలుసుకున్నారు. అందుకు హజ్రత్ అలీ రజి "వారు ఎక్కడికి వెళ్ళారో నాకు తెలియదు, నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంపై పర్యవేక్షకుడిని కాదు కదా!, మీరు మక్కా నుండి వెళ్ళిపొమ్మని వారిని బలవంతం చేశారు, కావున వారు వెళ్ళిపోయారు " అని సమాధానం ఇచ్చారు.

ఇక్కడ హజ్రత్ అలీ రజి విషయములో హజ్రత్ అలీ రజి వ్యక్తిత్వం విభిన్న కోణములు తెలిసి పోయాయి. ప్రతి అనుచరునితో హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు వున్న సంబంధము కూడ తెలుస్తుంది.

హజ్రత్ అలీ రజిపై అల్లాహ్ తఆలా పంపిన మొదటి శుభము ఏమిటనగా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంనకు అల్లుడు అయ్యే సత్కారము హజ్రత్ అలీ రజికు లభించినది. అల్లాహ్ తఆలా వారికి అందించిన రెండవ శుభము ఏమిటనగా అల్లాహ్ తాలా వారి పట్ల హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హృదయములో అగాధ ప్రేమను నింపాడు. అందుకే హుజూర్ (స) వారిని పదే పదే ప్రశంసించేవారు.

ఇప్పుడు కొందరు మృతుల గురించి ప్రస్తావించెదను. వీరి అంత్యక్రియ ప్రార్థన కూడ చదివింతును. వీరిలో మొదటి వ్యక్తి డా॥ తాహిర్ మహ్మూద్ గారు అమరులు. వీరు తారిఖ్ మహ్మూద్ ముఢ్ బలూచాం, జిల్లా నన్కానా గారి కుమారులు. అహ్మదియ్యత్ వ్యతిరేకులు వీరిని 20 నవంబర్ 2020వ తేదీన జుమా నమాజ్ చదివిన తర్వాత అనగా గత జుమా రోజు ఫైరింగ్ చేసి అమరులుగా మార్చారు. మరో జనాజ గౌ॥ జమాలుద్దీన్ మహ్మూద్ సీరాలియోన్ జాతీయ జనరల్ కార్యదర్శి గారిది. 3 నవంబర్ తేదీన అకస్మాత్తుగా గుండె నిప్పి వలన మృతి చెందారు. మరో అంత్యక్రియ ప్రార్థన గౌ॥ మన్సూరహ్ బుష్రా గారిది. వీరు డా॥ లతీఫ్ ఖురైషి గారి తల్లి. నవంబర్ 6వ తేదీన 97 సం॥ల వయసులో మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వఇన్నా ఇలైహి రాజివూన్.

అల్లాహ్ తఆలా మృతులతో క్షమాగుణము, కరుణతో వ్యవహరించుగాక! స్థాయి అంతస్థులను పెంచుగాక! జుమా తర్వాత వీరందరి అంత్యక్రియ ప్రార్థన చదివింతును. ఇన్‌షా అల్లాహ్.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 27 నవంబర్ 2020, (27 నబువ్వత్ 1399 హి.ష) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ
أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ ـ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ـ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ـ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ـ
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ـ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ـ
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ـ

ఈ రోజు హజ్రత్ అలీ బిన్ అబూ తాలిబ్ రజి ప్రస్తావనతో ఖులఫాయే రాషిదీన్ ప్రస్తావన పరంపరను ప్రారంభించెదను. హజ్రత్ అలీ తండ్రి పేరు అబూ తాలిబ్, వారి తండ్రి పేరు అబ్దుల్ ముత్తలిబ్, వారి తండ్రి పేరు హాషిమ్. హజ్రత్ అలీ రజి తండ్రి అసలు పేరు అబ్దుల్ మున్నాఫ్ కాని వారు అబూ తాలిబ్ అనే పేరుతోనే ఎక్కువగా గుర్తించబడ్డారు. హజ్రత్ అలీ రజి తల్లి పేరు ఫాతిమా, ఆమె తండ్రి పేరు అసద్, వారి తండ్రి పేరు హాషిమ్. హజ్రత్ అలీ రజి ప్రవక్త (స) ప్రకటనకు 10 సంవత్సరాల పూర్వం జన్మించారు. హజ్రత్ అలీ రజియల్లాహు తాలా అనుహు గారి రూపు రేఖలను గూర్చి ఈ విధముగా చెప్పుకోవడం జరుగుతుంది. వారు మధ్యస్తముగా ఉండేవారు, నల్లటి కన్నులు, అందమైన శరీరాకృతి, వెడల్పు భుజాలు గలవు. (అల్ అసాబ ఫిత్తమీజుస్సహాబ లి ఇబ్నే హజార్ ఉస్కలాని సంపుటి 4, పుట 464, అలీ బిన్ అబూ తాలిబ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 1995)(ఉసదుల్ ఘాబా మఅరుఫతుస్సహాబ లి ఇబ్నే అసీర్, సంపుటి 04, పుట 87-88, అలీ బిన్ అబూ తాలిబ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ లిబ్నాన్ 2003)(అల్ ఇస్తియాబ్ ఫి మఅరుఫతుస్సహాబ, సంపుటి 3, పుట 218, అలీ బిన్ అబూ తాలిబ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 2002).

హజ్రత్ అలీ రజి జన్మించిన సమయంలో అబూ తాలిబ్ పని మీద ఇతర ప్రాంతానికి వెళ్ళెను. కావున హజ్రత్ అలీ రజి తల్లి గారు, తమ తండ్రి పేరైన అసద్ పేరును హజ్రత్ అలీ రజికు ముందుగా నామకరణం చేశారు. కాని అబూ తాలిబ్ తిరిగి వచ్చాక ఆ పసికందుకు అలీ అని నామకరణం చేశారు, ఫలితముగా అసద్‌కు బదులుగా అలీగానే పేరుగాంచారు. హజ్రత్ అలీకి ముగ్గురు సోదరులు, ఇద్దరు సోదరీమణులు ఉండేవారు. సోదరుల పేర్లు తాలిబ్, అఖీల్, జఅఫర్ కాగా, సోదరీమణుల పేర్లు ఉమ్మే హానీ, ఉమ్మే జుమాన. వారిలో తాలిబ్ మరియు జుమాన కాకుండా మిగిలిన వారందరు ఇస్లాంను స్వీకరించారు. (తారీఖుల్ ఖమీస్, సంపుటి 1, పుట 295-297 మరియు సంపుటి 2, పుట 421, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 2009)

హజ్రత్ అలీ రజి అబుల్ హసన్, అబూ సబ్‌తైన్, అబూ తురాబ్ అనే పేర్లతో కూడ పిలువబడేవారు. (ఉసదుల్ ఘాబా అల్ మాఅరుఫతుస్సహాబ, లి ఇబ్నే అసీర్ సంపుటి 4, పుట 88, అలీ బిన్ అబూ తాలిబ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ లిబ్నాన్ 2003)(సహీ బుఖారి, కితాబు స్వలాత్, బాబ్ నౌముర్రిజాల్ ఫిల్ మస్జిద్ హదీస్ 441)

సహీ బుఖారికి చెందిన కథనము మేరకు హజ్రత్ సోహెల్ బిన్ సఅద్ రజి ఇలా తెల్పుచున్నారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఫాతిమా రజి ఇంటికి వచ్చినప్పుడు ఇంట్లో హజ్రత్ అలీ రజి లేకుండెను. హుజూర్ (స) మీ పిన్నాన్న కుమారుడు ఎక్కడ? అని ప్రశ్నించగా, హజ్రత్ ఫాతిమా రజి నాకు మరియు వారి మధ్య చిన్న గొడవ అయింది, అందుకని వారు అలిగి నాతో చెప్పకుండా ఎక్కడికో వెళ్ళిపోయారు అని సమాధానం ఇచ్చారు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అలీ రజి ఎక్కడ ఉన్నాడో తెలుసుకొని రమ్మని ఒక వ్యక్తిని పంపారు. కొంత సేపటికి ఆ వ్యక్తి తిరిగి వచ్చి ఓ రసూలుల్లాహ్! వారు మస్జిద్‌లో పడుకున్నారు అని తెలిపాడు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మస్జిద్‌కు చేరుకొని చూడగా హజ్రత్ అలీ రజి నిద్రిస్తున్నారు. వారి క్రింది

దుప్పటి ప్రక్కకు జరిగిపోయింది. ఫలితముగా వారి శరీరానికి నదుముకు మట్టి అంటుకున్నది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ మట్టిని దులిపి ఓ అబూ తురాబ్ లెమ్ము!, ఓ అబూ తురాబ్ లెమ్ము !అని మేల్కొల్పినారు.

(సహి బుఖారి కితాబుస్సలాత్, బాబ్ నౌముర్రిజాలు ఫిల్ మస్జిద్ , హదీస్ 441)

అప్పటి నుండి వారు అబూ తురాబ్ అని పిలువబడేవారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సంరక్షణలోకి వారు ఎలా వచ్చారు? అనే విషయాన్ని చూసినచో ముజాహిద్ బిన్ జబర్ అబుల్ హజ్జాజ్ ఇలా ఉల్లేఖించారు. ఖురైష్‌లకు ఒక పెద్ద కష్టము వచ్చిన సమయంలో అల్లాహ్ తాలా హజ్రత్ అలీరజిపై ఎన్నో శుభములు, ఎన్నో బహుమానములు, ఎంతో మంచిని చేకూర్చినాడు. హజ్రత్ అబూ తాలిబ్‌కు అనేక మంది సంతానం. ఆ కాలంలో కరువు కాటకాలు ఏర్పడ్డాయి. ఈ క్రమంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హాషీం కుమారులలో అత్యంత సంపన్నులుగా ఉన్నటు వంటి తన పిన్నాన్న హజ్రత్ అబ్బాస్ రజి తో " ఓ అబ్బాస్! నీ సోదరుదు అబూ తాలిబ్‌కు అధిక సంతానం గలదు. ఈ కరువు సమయంలో ప్రజల పరిస్థితుల ఎలా ఉన్నాయో వాటిని నీవు కూడ చూస్తున్నావు కదా! కావున వారికి సంతాన భారాన్ని కొంత తగ్గించుటకు నీవు నాతో రమ్ము అని పిలిచారు. ఆపై ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి కుమారులలో ఒకరిని నేను పెంచు కుంటాను, ఒకరిని నీవు పెంచుకొనుము, అలా మన ఇద్దరం హజ్రత్ అబూ తాలిబ్ కుమారులను పంచుకుందాం అని హజ్రత్ అబ్బాస్ రజితో అన్నారు. అందుకు హజ్రత్ అబ్బాస్ రజి కూడ సరే మంచిది అని అన్నారు. ఇరువురు కలసి హజ్రత్ అబూ తాలిబ్ వద్దకు చేరుకొని "మేము మీ కుమారులను పెంచుకోవాలను కుంటున్నాము. ఫలితముగా వారు ఇప్పుడు ఉన్న పరిస్థితుల నుండి మెరుగైన పరిస్థితులకు మారిపోవుదురు కదా!" అని అన్నారు. అందుకు అబూ తాలిబ్ అఖీల్‌ను నాకు వదిలి మిగిలిన వారిని మీరు ఎలాగైన పంచుకోండి అని సమాధానం ఇచ్చారు. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అలీరజి చేతిని పట్టుకొని తన దగ్గరికి తీసుకున్నారు. హజ్రత్ అబ్బాస్ రజి హజ్రత్ జాఫర్ రజిను తమ వెంట తెచ్చుకున్నారు. హజ్రత్ అలీ రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతోనే ఉండిపోయారు. అలా కొంత కాలానికి అల్లాహ్ తాలా హుజూర్ (స)ను ప్రవక్తగా అవతరింపజేశారు. ఆ సమయంలో హజ్రత్ అలీ రజి హుజూర్ (స) ను విశ్వసించి అనుసరించసాగారు. హజ్రత్ జాఫర్ రజి హజ్రత్ అబ్బాస్ రజితో పాటు ఉన్నారు. ఆ తరువాత కొంత కాలానికి హజ్రత్ జాఫర్ రజి కూడ ఇస్లాంను స్వీకరించారు. హజ్రత్ జాఫర్ రజి ఇస్లాంను స్వీకరించిన తరువాత హజ్రత్ అబ్బాస్ రజి వారి సంరక్షణ బాధ్యత నుండి వైదొలిగారు. (తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 225, జికర్ అల్ ఖబర్ ఉమ్మా కాన మిన్ అమర నబి సల్లల్లాహు అలైహి వసల్లం.... ప్రచురణ దారుల్ ఫికర్ లిబ్నాన్ 2002)

పైన పేర్కొనబడిన ఆధారం తారీకే తిబ్రీకి చెందినది. ఈ విషయాన్నే హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ రజిగారు ఈ విధముగా వ్రాసారు: అబూ తాలిబ్ చాలా పేరుగాంచిన ప్రముఖ నాయకులలో ఒకరు. కాని పేదవారు. చాలా కష్టముగా వారి జీవితం కొనసాగేది. ప్రత్యేకించి మక్కాలో కరువు కాటకాలు వచ్చిన సంవత్సరం చాలా ఇబ్బందిగా జీవించేవారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తన పిన్నాన్న పడుచున్న ఇబ్బంధులను చూసి మరో పిన్నాన్న అయినా అబ్బాస్‌తో ఒకరోజు" ఓ పిన్నాన్న ! నీ సోదరుడైన అబూ తాలిబ్ ఆర్థిక పరిస్థితి చిన్నాభిన్నముగా ఉన్నది. ఒకవేళ వారి కుమారులలో ఒకరిని నీవు మీ ఇంటికి తీసుకవెళ్ళినచో, మరొకరిని నేను మా ఇంటికి తీసుకవెళ్ళినచో చాలా బాగుంటుంది కదా" అని అన్నారు. అబ్బాస్ కూడ ఈ ఆలోచనను సమర్థించారు. అలా ఇరువురు కలసి అబూ తాలిబ్ ఇంటికి వెళ్ళారు. వారి ముందు వీరి అభిప్రాయాన్ని వ్యక్త పరిచారు. అబూతాలిబ్‌కు వారి కుమారుడైన అఖీల్ అంటే చాలా ఇష్టం. అబూ తాలిబ్‌కు అఖీల్‌పై చాలా ప్రేమాభిమానాలు గలవు. కావున అబూతాలిబ్ అఖీల్‌ను నా వద్ద విడిచి మిగిలిన వారిని మీరు మీ ఇష్ట ప్రకారం తీసుకవెళ్ళవచ్చును అని అనుమతి నిచ్చారు. అలా హజ్రత్ జాఫర్ అబ్బాస్ తమ ఇంటికి తీసుకవెళ్ళగా, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అలీ రజిను తమ ఇంటికి తీసుకవచ్చారు. ఆ సమయంలో హజ్రత్ అలీ రజి సుమారు ఆరు లేదా ఏడు సంవత్సరాల వయస్సును కల్గి యుండవచ్చును. ఆ తరువాత హజ్రత్ అలీ రజి శాశ్వతముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతోనే ఉండిపోయారు. (సీరత్ ఖాతమున్న బీయ్యాన్ (స) పుట 111, హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం,.ఏ)

హజ్రత్ అలీ రజి ఇస్లాం స్వీకరించిన విషయాన్ని ఇబ్నే ఇస్‌హాఖ్ ఈ విధముగా వ్రాసారు: హజ్రత్ ఖదీజా రజి ఇస్లాంను స్వీకరించి, హుజూర్ (స)తో పాటు ఒక రోజు నమాజ్ సల్పిన తరువాత హజ్రత్ అలీ బిన్ అబూ తాలిబ్ రజి ఇస్లాంను స్వీకరించారు. కథకుడు మరల ఇలా తెలిపెను. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హజ్రత్ ఖదీజా రజి ఇరువురు నమాజ్ సల్పుచుండగా హజ్రత్ అలీ చూసి, ఓ ముహమ్మద్! సల్లల్లాహు అలైహి వసల్లం ఇది ఏమిటి? అని ప్రశ్నించగా, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం " ఇది అల్లాహ్ ధర్మము. దీనిని అతడు మనకొరకు ఇష్టపడ్డాడు. ఈ ధర్మముతో పాటు తన ప్రవక్తను కూడ అవతరింపజేశాడు. కావున నేను అల్లాహ్ మరియు అతని ఆరాధనల వైపు మరియు లాత్, ఉజ్జాలను తిరస్కరించుట వైపు ఆహ్వానిస్తున్నాను." అని వివరించారు. అందుకు హజ్రత్ అలీ రజి హుజూర్ (స) తో " ఇలాంటి విషయాలను నేను గతంలో ఎన్నడు విన్నలేదు, అబూ తాలిబ్‌ను సంప్రదించకుండా ఈ విషయంలో నేను ఎలాంటి నిర్ణయమును తీసుకోలేను" అని సమాధానం ఇచ్చారు. కాని ప్రవక్తుత్వ ప్రకటన కంటే ముందే ఈ విషయం బయటపడుటకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సుముఖతను చూపలేదు. కావున హుజూర్ (స) హజ్రత్ అలీ రజితో " ఓ అలీ! ఒకవేళ నీవు ఇస్లాంను స్వీకరించకున్నను పర్వాలేదు కాని కనీసం ఈ విషయాన్ని ప్రస్తుతం గోప్యముగానే ఉంచుము " అని అన్నారు. మొత్తానికి అలీ రజి ఆ రోజు రాత్రి పడుకున్నారు. కాని ఆ రాత్రియే అల్లాహ్ తాలా వారి హృదయాన్ని ఇస్లాం కొరకు తెరిచారు. అందువలన వారు ఉదయం కాగానే హుజూర్ (స) వద్దకు విచ్చేసి, ఓ ముహమ్మద్ ! సల్లల్లాహు అలైహి వసల్లం రాత్రి మీరు నాకు తెల్పిన విషయాలను మరల తెల్పగలరా! అని విన్నవించుకొనెను. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం " అల్లాహ్ తప్ప మరెవరు కూడ ఆరాధనకు అర్హుడు కాదని నీవు సాక్ష్యమివ్వుము. అతడు ఒక్కడే అతనికి సాటి ఎవరు లేరు. లాత్ మరియు ఉజ్జాలను తిరస్కరించుము. అల్లాహ్‌కు సాటిచేయు వాటి నుండి ప్రక్కకు వైదొల్గుము" అని వివరించారు. అప్పుడు హజ్రత్ అలీ రజి ఇస్లాంను స్వీకరించారు, ఆపై అలాగే నడుచుకున్నారు. కాని హజ్రత్ అలీ రజికు తన తండ్రి అబూ తాలిబ్‌పట్ల ఉన్న భయం వలన చాటుగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చేవారు. తమ ఇస్లాం స్వీకరించిన విషయాన్ని దాచి పెట్టారు. (ఉసదుల్ ఘాబా సంపుటి 4, పుట 88-89, అలీ బిన్ అబూ తాలిబ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2003).

వాస్తవానికి వారు హుజూర్ (స) ఇంట్లోనే ఉండేవారు. కథనాలలో ఈ విధముగానే పేర్కొనబడింది. ఇది ఉసదుల్ ఘాబాకు చెందిన కథనము.

హజ్రత్ ఖదీజా రజి తరువాత అందరి కంటే ముందుగా ఇస్లాంను స్వీకరించిన వారు హజ్రత్ అలీ రజి. ఆ సమయంలో హజ్రత్ అలీ రజికు 13 సంవత్సరాల వయస్సు ఉంటుంది. మరి కొన్ని కథనాలలో 15, 16 మరియు 18 సంవత్సరాల వయస్సు ఉంటుందని కూడ పేర్కొనడం జరిగింది.

(అల్ ఇస్తియాబు ఫిమఅరుఫతు స్సహాబ, సంపుటి 3, పుట 200, అలీ బిన్ అబూ తాలిబ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2002).

చరిత్ర కారులు పురుషులలో అందరి కంటే ముందుగా ఎవరు ఇస్లాంను స్వీకరించారు? అనే అంశాన్ని చర్చించారు. హజ్రత్ అబూబకర్ రజి లేదా హజ్రత్ అలీ రజి లేదా హజ్రత్ జైద్ రజి. కొందరు చరిత్ర కారులు ఈ అంశాన్ని ఈ విధముగా పరిష్కరించారు. పిల్లలలో హజ్రత్ అలీ రజి, పురుషులలో హజ్రత్ అబూ బకర్ రజి, బానిసలలో హజ్రత్ జైద్ రజిఇతరుల కంటే ముందుగా ఇస్లాంను స్వీకరించారని నిర్ధారించారు. ఈ అంశాన్ని కూడ హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ గారు తమ అభిప్రాయము మేరకు ఈ విధముగా వివరించారు: హజ్రత్ ఖదీజా ఇస్లాంను స్వీకరించిన తరువాత పురుషులలో ఎవరు ముందుగా ఇస్లాంను స్వీకరించారు అనే విషయంలో చరిత్ర కారులు చాలా చర్చలు జరిపారు. కొందరు హజ్రత్ అబూ బకర్ అబ్దుల్లాహ్ బిన్ అబి ఖఅఫా అని, మరి కొందరు హజ్రత్ అలీ రజిఅని, అప్పటికి వారి వయస్సు సుమారు 10 సంవత్సరాలని, మరికొందరు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వతంత్ర బానిస అయినా హజ్రత్ జైద్ బిన్ హారిస రజి అని పేర్కొన్నారు. కాని నా దృష్టిలో ఈ చర్చ వృధాయే. హజ్రత్ అలీ బిన్ అబూ తాలిబ్ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇంటి సభ్యులే. హుజూర్ (స) పిల్లల వలే వీరు కూడ హుజూర్ (స)తో ఉండేవారు. వారు విశ్వసించారు అని అనడానికి వారు వేరుగా విశ్వసించాము అని ప్రకటించవలసిన అవసరం ఏమి లేదని స్వయముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారే తెలిపారు. కావున వారి పేరును ఈ చర్చలోకి తీసుకరావడం

సరికాదు. అనగా వారు విశ్వసించినంత మాత్రమున ఆ సమయంలో విశ్వసించాము అని ప్రకటన చేయవలసిన అవసరం ఏమి లేకుండెనని ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపారు. కావున వారి పేరును చర్చలోకి తీసుకరావడం సరికాదు. మిగిలిన విషయానికి వచ్చినచో హజ్రత్ అబూ బకర్ రజియే అందరరి కంటే ముందుగా ఇస్లాంను స్వీకరించినారని అందరు ఏకీభవిస్తారు. " (సీరత్ ఖాతమున్నబియ్యీన్ సల్లల్లాహు అలైహి వసల్లం, పుట 121, హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ రజి).

హజ్రత్ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు: "హజ్రత్ మూసా అలైహిస్సలాం అల్లాహ్ తాలాను వేడుకున్న తరువాత వారికి ఒక సహాయకుడిని అనుగ్రహించడం జరిగింది. కాని ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వైభవాన్ని చూడండి. వేడుకోకుండానే హుజూర్ (స)కు సహాయకుడు అనుగ్రహించబడ్డాడు." ఇక్కడ హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి హజ్రత్ ఖదీజా రజిను గూర్చి ప్రస్తావించుచున్నారు. హజ్రత్ ఖదీజా హుజూర్ (స) కు సహాయంగా నిలిచారు. మరల ఇలా తెలిపారు: చూడండి ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వైభవాన్ని చూడండి, వారు వేడుకొనకుండానే హుజూర్ స కు సహాయకులు అనుగ్రహించబడ్డారు." అనగా హజ్రత్ ఖదీజా, హుజూర్ (స)కు వారి పై చాలా ప్రేమాభిమానాలు ఉన్నాయి. అందరికంటే ముందుగానే వారు విశ్వసించారు. ఎందుకనగా ప్రతి ఒక్కరి మతము, సిద్ధాంతం వారి వారి ఇష్టాను సారంగా ఉంటుంది. ఎవరు కూడ ఎవరిని బలవంతముగా మార్చలేరు. అందుకే ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఖదీజాకు మొదటి దైవవాణిని గూర్చి తెల్పినప్పుడు వారు సహకరించక పోయే అవకాశం కూడ ఎక్కువగానే ఉంటుంది. అంతేగాకా ఇలాంటి పరిస్థితులలో నేను బాగా ఆలోచించిన తరువాత నా అభిప్రాయాన్ని తెల్పుతాను అని కూడ సమాధానం ఇవ్వవచ్చును. కాని వారు అలా చేయలేదు. హజ్రత్ ఖదీజ రజి ఎలాంటి ఆలోచనలు చేయకుండా, క్షణం ఆలస్యం చేయకుండా, ఏ విధముగాను సంకోచించకుండా హుజూర్ (స) ప్రకటనను బలపరిచారు. తద్వారా బహుశా ఖదీజ తమను విశ్వసించదేమో అనే భయం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మనస్సులో నుండి మాయమై పోయింది. అలా అందరి కంటే ముందుగా హజ్రత్ ఖదీజా రజి విశ్వసించారు. ఆ సమయంలో అల్లాహ్ తాలా ఆకాశ సింహాసంపై కూర్చొని "అలైసల్లాహు బికాఫిన్ అబ్దహు అనగా ఓ ముహమ్మద్! సల్లల్లాహు అలైహి వసల్లం నీకు ఖదీజా పట్ల చాలా ప్రేమాభిమానాలు ఉన్నాయి. కావున ఖదీజా ఎక్కడ నిన్ను వదిలి వేస్తుందో అనే భయం కూడ నీలో ఉన్నది. ఖదీజా నిన్ను విశ్వసిస్తుందా? లేదా? అనే ఆందోళన నీలో ఉన్నది. కాని మేము నీ అవసరాన్ని పూర్తి చేశామా? లేదా?" అని ధైర్యాన్నిచ్చాడు. మరల హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు: "ఆ తరువాత హుజూర్ (స) ఇంట్లో దైవవాణిని గూర్చి చర్చించడం ప్రారంభించగా, ఆ ఇంట్లోనే ఉన్నటు వంటి స్వతంత్ర బానిస హజ్రత్ జైద్ బిన్ హారిస్ రజి ముందుకు వచ్చి ఓ రసూలుల్లాహ్! నేను మిమ్ములను విశ్వసిస్తున్నాను అని ప్రకటించారు. ఆ తరువాత హజ్రత్ అలీ రజి అప్పటి వారికి 10 సంవత్సరాల వయస్సు, పూర్తిగా బాల్యంలోనే ఉన్నారు. తలుపు ప్రక్కన నిలబడి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హజ్రత్ ఖధీజా రజిల మధ్య కొనసాగుచున్న దైవవాణి సంభాషణలను వినసాగారు. బాల్యమే అయినప్పటికి హజ్రత్ అలీ రజితెలివిగల వారు, మేధస్సు గలవారు, పైగా మంచి తనం కూడ గలదు. వారిలో ఉన్నటు వంటి పుణ్యలక్షణాలు ఉత్సాహాన్ని ప్రదర్శిస్తున్నప్పటికి అవి ఇంకా పరిపక్వం చెందలేదు. మంచి చెడుల విచక్షణ గుణాలు వారిలో ఉన్నప్పటికి అవి ఇంకా వారి మనస్సులో నుండి బయటికి రాలేదు. ఇస్లాంను స్వీకరించు గుణంను అలీ స్వభావంలో అల్లాహ్ తాలా లీనం చేసినప్పటికి స్వీకరించుటకు ఇంకా అవకాశం రాలేదు. కాని ఇక తమ ఉద్వేగాన్ని బహిర్గత పర్చుకొనుటకు అవకాశం లభించిందని తెలుసుకున్న తరువాత, తన విజ్ఞతను ప్రదర్శించు సమయం వచ్చిందని తెలుసుకున్న తరువాత, ఇక దేవుడు తనవైపు పిలుస్తున్నాడని గ్రహించిన తరువాత హజ్రత్ అలీ తన మనస్సులో నిండియున్న విశ్వాసంను భారంతో, సిగ్గుతో ముందుకు వచ్చి ఓ రసూలుల్లాహ్! మా పిన్నమ్మ ఏ విషయంలో మిమ్ములను విశ్వసించారో, ఏ విషయంలో జైద్ రజివిశ్వసించారో ఆ విషయంలో నేను కూడ విశ్వసిస్తున్నాను అని విన్నవించుకున్నారు. "

(రసూలుల్లాహ్ సల్లల్లాహుఅలైహి వసల్లం గారి జీవితం లోని ప్రముఖ ఘట్టాలను.... అన్వారుల్ ఉలూమ్, సంపుటి 19, పుట 127-128).

తబ్రి చరిత్రలో ఈ విధముగా వ్రాసి యున్నది. నమాజ్ సమయం కాగానే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మక్కాకు చెందిన లోయల వైపు వెళ్ళేవారు. హజ్రత్ అలీ రజి కూడ అబూ తాలిబ్ మరియు హుజూర్ (స) ఇతర పిన్నానల నుండి వారి జాతి వారి నుండి దూరంగా గోప్యముగా హుజూర్ (స)తో పాటు వెళ్ళేవారు. ఇరువురు అక్కడే నమాజ్ను సల్పి సాయంత్రం వేళ ఇంటికి తిరిగి వచ్చేవారు. ఈ పరంపర కొనసాగుతూనే ఉన్నది. ఒకరోజు వారు ఇరువురు నమాజ్ సల్పుచుండగా అబూతాలిబ్ వారిని గమనించాడు. ఆపై రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఓ నా సోదరుడి కుమారా! మీరు అనుసరిస్తుండగా నేను చూసిన ఈ ధర్మము ఏమిటి? అని ప్రశ్నించారు. అందుకు హుజూర్ (స) ఓ నా పిన్నాన్నా! ఇది అల్లాహ్ మరియు అతని దేవదూతలు, అతని అవతార పురుషుల ధర్మం. మన తండ్రి అయినా హజ్రత్ ఇబ్రాహీం గారి ధర్మం అని లేదా ఈ పదాలను పోలిన పదాలలో సమాధానం ఇచ్చారు. ఆ తరువాత మరల ఇలా తెలిపారు: అల్లాహ్ తాలా ఈ ధర్మంతో పాటు ఈ ప్రజల కొరకు నన్ను అవతరింపజేశాడు. కావున ఓ పిన్నాన్నా! ఈ విషయంలో అనగా నేను మీకు ఈ ధర్మమును గూర్చి తెలుపడం మరియు మార్గదర్శకం చేయడంలో మీరు అందరి కంటే ముందుగా అర్హులు, కావున మీరు నన్ను స్వీకరించి, నాకు సహాయంను అందించినచో మీరు అందుకు ప్రతిఫలమును దేవుని నుండి పొందగలరు అని వివరించారు. అందుకు అబూ తాలిబ్ ఓ నా సోదరుడి కుమారుడా!, నేను అనుసరిస్తున్న మరియు నా తండ్రి, నా తాత ముత్తాలు అనుసరించిన నా ధర్మమును వీడేంత సహాసం చేయలేను. కాని దేవుని ప్రమాణం! నేను ప్రాణాలతో ఉన్నంత వరకు నీకు ఎలాంటి ఇబ్బంది రాకుండా నేను చూస్తాను అని మాట ఇచ్చారు.

(తారీఖే తబ్రీ, సంపుటి 2, పుట 225, బాబ్ జికర్ అమ్మా కాన మిన్ అమర నబిఅల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇంద ఇబ్తిదా......... దారుల్ ఫికర్ 2002)

ఈ విషయాన్ని గూర్చి హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ ఈ విధముగా తెలిపారు: ఒకసారి ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హజ్రత్ అలీ రజి కలిసి మక్కాలోని ఒక లోయ ప్రాంతంలో నమాజ్ సల్పుచున్నారు. అనుకోకుండా ఆ లోయ ప్రక్కన నుండే అబూ తాలిబ్ వెళ్ళు చుండెను. అబూ తాలిబ్కు అప్పటి వరకు ఇస్లాంను గూర్చి ఎలాంటి సమాచారం లేకుండెను. అందుకే అతడు అక్కడే నిలబడి ఎంతో ఆశ్చర్యంతో వారు సల్పుచున్న నమాజ్ను పరిశీలించసాగారు. హుజూర్ (స) నమాజ్ను పూర్తి చేసిన తరువాత " ఓ నా సోదరుడి కుమారుడా! నీవు అనుసరిస్తున్న ఈ ధర్మం పేరు ఏమిటి?" అని అబూతాలిబ్ అడుగగా, అందుకు హుజూర్ (స) "ఓ పిన్నాన్నా ఇది దేవుని ధర్మం, ఇబ్రాహీం ధర్మం" అని సమాధానం ఇచ్చారు, ఆపై అబూతాలిబ్కు హుజూర్ (స) ఇస్లాం సందేశాన్ని అందించి వారిని ఇస్లాం వైపుకు ఆహ్వానించగా, అబూ తాలిబ్ నేను నా తండ్రి మరియు తాతా ముత్తాల ధర్మమును వీడును అని చెప్పి మాటను మార్చారు, కాని వెంటనే తన కుమారుడైన అలీ రజిను చూస్తూ ఆc కుమారుడా! నీవు నిస్సందేహముగా ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంకు సహకరించుము. ఎందుకనగా వారు కేవలం సన్మార్గం, సత్కార్యముల వైపు కాకుండా మరో వైపు తీసుకవెళ్ళడనే నమ్మకం నాకు ఉంది అని హితబోధ చేశారు.

(సీరత్ ఖాతమున్నబియ్యీన్, పుట 127, హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ రజి)

దైవాదేశం మేరకు దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమ సమీప బంధువులను హెచ్చరించే విషయం ఒక చోట ఈ విధముగా గలదు. హజ్రత్ బరాఅ బిన్ హాజిబ్ రజి ఈ విధముగా తెలిపారు: వ అన్జిర్ అషీరతకల్ అఖ్రబీన్ (అష్షురఅ: 215) అనగా నీవు నీ కుటుంబ సభ్యులను అనగా సమీప బంధువులను హెచ్చరించుము అనే సూక్తి అవతరించగా, హుజూర్ (స) హజ్రత్ అలీ రజితో ఇలా అన్నారు: అలీ మన కొరకు ఒక సాఅ అన్నంతో పాటు ఒక మేక తొడను వండించుము అని ఆదేశించారు. మరొక కథనంలో సాఅకు బదులుగా ముద్దా అని పేర్కొనబడింది. ఒక సాఅ నాలుగు ముద్దాలతో సమానం అనగా రెండున్నర కిలోల బియ్యం అని అర్థం. ఇక్కడ మరొక విషయాన్ని కూడ లిఖించబడింది. కుఫా మరియు ఇరాక్ ప్రజల సాఅ అనే కొలత 8 ముద్దాలకు సమానం. అనగా నాలుగు కిలోలు లేదా నాలుగున్న కిలోలు అని అర్థం. మొత్తానికి కొద్ది పాటి భోజనమే అని అర్థం. అది రెండున్నర కిలోలే గావచ్చును, లేదా నాలుగున్నర కిలోలే గావచ్చును. కుటుంబ సభ్యులను పిలిచి విందు చేయాలని నిశ్చయించుకున్నారు. అందుకోసం వంటలు వండించారు. ఆపై హుజూర్ (స) తమ కోసం ఒక గిన్నే నిండపాలను సిద్ధం చేసి అబ్దుల్ ముత్తలిబ్ వారసులందరిని ఆహ్వానించమని ఆదేశించారు. హజ్రత్ అలీ రజి ఇలా తెలిపారు: నేను ఆదేశానుసారం ఏర్పాట్లు చేశాను. వారందరు

సుమారు 39 లేదా 40 మంది వరకు ఉండవచ్చును. వారిలో హుజూర్ (స) పిన్నాన్నలు అబూ తాలిబ్, హంజా, అబ్బాస్, అబూలహబ్ మొ॥వారు ఉన్నారు. నేను హుజూర్ (స) ముందు సిద్ధం చేసిన ఆహారాన్ని తీసుకరాగా, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పాత్రలోని మాంసం ముక్కలను తీసుకొని తమ దంతాలతో కొరికి చూసి మరల ఆ పాత్రలోనే వేశారు. ఇలా కేవలం శుభము కొరకు మాత్రమే చేయడం జరిగింది. ఆపై అల్లాహ్ నామముతో భుజించండి అని అతిథులకు వడ్డించారు. అతిథులందరు కడుపు నిండా భుజించారు. దేవుని ప్రమాణం! నేను వారందరికి వడ్డించిన భోజనం కేవలం ఒకరిద్దరికి మాత్రమే సరిపడేది. ఆపై హుజూర్ (స) ప్రజలకు త్రాగించుము అని ఆదేశించగా, వారందరికి నిండుగా ఉన్న పాల గిన్నెను ఇచ్చాను. వారందరు ఆ పాలను కడుపు నిండా త్రాగారు. దేవుని ప్రమాణం! ఆ పాలను కూడ కేవలం ఒక్కరు మాత్రమే త్రాగగలరు. ఆ తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సందేశాన్ని అందించుటకు ప్రయత్నించగా అబూ లహబ్ తొందర తొందరగా వేరొక విషయాన్ని చర్చించ సాగాడు. ఆపై " మీ మిత్రుడు మీకు ఎలాంటి మహిమను చూపాడో చూడండి " అని అన్నాడు. అందుకు ప్రజలు అక్కడి నుండి లేచి వెళ్ళిపోయారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి సందేశాన్ని అందించలేక పోయారు. మరుసటి రోజు కూడ హుజూర్ (స) హజ్రత్ అలీ రజితో ఓ అలీ! నిన్న ఏర్పాటు చేసినట్లుగానే ఈ రోజు కూడ విందును ఏర్పాటు చేయమని ఆదేశించారు. కావున నేను వంటలను సిద్ధం చేసి మరల ప్రజలను ఏకం చేశాను. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నిన్న శుభములు కల్పించిన విధముగానే ఈ రోజు కూడ శుభములు కల్పించారు. ఆ తరువాత ప్రజలు కడుపు నిండా తిన్నారు, త్రాగారు. ఆ తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సందేశాన్ని అందించారు: ఓ అబ్దుల్ ముత్తలిబ్ వారసులారా! తమ జాతి కొరకు ఇంత కన్న గొప్ప విషయాన్ని మీకు తెల్పువారు మరెవ్వరు లేరని నేను భావిస్తున్నాను. నేను మీ కొరకు ఒక గొప్ప సందేశాన్ని తీసుకవచ్చాను. నేను మీ కొరకు ఇహపరలోకాలలో ఉత్తమమైన సందేశాన్ని తీసుకవచ్చాను. ఈ విషయంలో ఎవరు నాకు సహకరించెదరు అని అడిగారు. హజ్రత్ అలీ రజి ఇలా తెలిపారు: అప్పుడు అందరు మౌనాన్ని ప్రదర్శించారు. కాని నేను మాత్రం "ఓ రసూలుల్లాహ్! వీరందరిలో నేను చిన్నవాడినే అయినప్పటికి నేను మీకు సహకరించుటకు సిద్ధముగా ఉన్నాను" అని సమాధానం ఇచ్చాను. (సబీలుల్ హుదా వర్రిషాద్, సంపుటి 2, పుట 324, ఫి అమరుల్లాహి సుబ్హానహు వ తాలా .... దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1993)(లుఘతుల్ హదీస్ సంపుటి 2, పుట 648, సాఅ పదమును అనుసరించి).

ఈ విషయాన్ని గూర్చి సీరత్ ఖాతమున్నబీయ్యీన్ (స)లో హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ గారు ఈ విధముగా వ్రాసారు: "ఒక విందును ఏర్పాటు చేసి, ఆ విందుకు అబ్దుల్ ముత్తలిబ్ వారసులను ఆహ్వానించుము, తద్వారా వారికి ఇస్లాం సందేశాన్ని అందించవచ్చునని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అలీ రజికి సూచించారు. ఆ ఆదేశం మేరకు హజ్రత్ అలీ రజి విందుకు తగిన ఏర్పాట్లు చేశారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ సమీప బంధువులందరిని సుమారుగా 40 మందిని ఆ విందుకు ఆహ్వానించారు. వారందరు భోజనం చేసిన తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి సందేశాన్ని అందించుటకు ప్రయత్నిస్తుండగా, దుష్టుడైన అబూ లహబ్ ఏదో మాట అన్నాడు. ఫలితముగా అందరు అక్కడి నుండి వెళ్ళిపోయారు. అందుకు హుజూర్ (స) ఈ అవకాశం చేయిజారి పోయింది, కావున మరొక విందుకు ఏర్పాట్లు చేయమని హజ్రత్ అలీరజిను ఆదేశించారు. ఫలితముగా హుజూర్ (స) బంధువులందరు మరల ఏకమైనారు. ఆ సమయంలో హుజూర్ (స) వారిని ఉద్దేశించి ఈ విధముగా మాట్లాడారు. ఓ అబ్దుల్ ముత్తలిబ్ వారసులారా!. నేను మీ కోసం మీ జాతి ప్రజలలో ఎవరు తీసుకరానంత గొప్ప సందేశాన్ని తీసుకవచ్చాను. నేను మిమ్ములను దేవుని వైపు ఆహ్వానిస్తున్నాను. ఒకవేళ మీరు నా మాటను స్వీకరించినచో మీరు ఇహపరలోకాల అనుగ్రహాలకు వారసులగుదురు. కావున ఈ కార్యదీక్షతలో ఎవరు నాకు సహకరించదెరు? అని ప్రశ్నించారు. అందుకు అందరు మౌనం ప్రదర్శించారు. నలువైపుల నిశబ్ధం ఆవహించినది. కాని ఆ నిశబ్ధాన్ని చీల్చుకుంటూ ఒక్కసారిగా అలకిడి వచ్చింది. ఒక 13 సంవత్సరాల బక్కపల్చని బాలుడు, కన్నీటి దారలు కార్చుతూ ఒక మూలకు నిలబడి " చూడడానికి నేను అందరి కంటే బలహీనుడనే, అందరి కంటే చిన్నవాడిని. అయినా కూడ నేను మీకు సహకరించెదను" ఇలా సమాధానం ఇచ్చాడు. ఆ బాలుడే హజ్రత్ అలీ రజి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అలీ రజిసమాధానంను విని తమ బంధువుల వైపు చూస్తూ ఇలా అన్నారు. మీరు ఈ బాలుడిని చూసి నేర్చుకొండి. అందుకు హుజూర్ (స) బంధువులు ఆ దృశ్యాన్ని చూసి గుణపాఠం నేర్చుకోవడానికి బదులుగా ఒక్కసారిగా నవ్వుకున్నారు. ఆపై అబూ లహబ్ తన పెద్ద సోదరుడైన అబూ తాలిబ్తో "చూడుము!, నీ కుమారుడిని అనుసరించమని ముహమ్మద్ నీతో అంటున్నాడు" అని అన్నాడు. అంతటితో ఆగకుండా వారు ఇస్లాం మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బలహీన స్థితిని గూర్చి హేళన చేస్తూ అక్కడి నుండి వెళ్ళిపోయారు.

(సీరత్ ఖాతమున్నబీయ్యాన్ సల్లల్లాహు అలైహి వసల్లం సేకరణ హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి పుట 128-129).

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఈ విషయమును గూర్చి ఈ విధముగా తెలిపారు: "హజ్రత్ అలీ రజి వీరత్వం, అది కూడ 11 సంవత్సర వయస్సులో " పిల్లలు ఈ విషయాన్ని చాలా శ్రద్ధతో ఆలకించాలి. " వారు ధార్మిక సేవకు ముందుకు వచ్చారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంపై దైవవాణి అవతరించినప్పుడు హుజూర్ (స) ఒక విందును ఏర్పాటుచేశారు. ఆ విందుకు మక్కాకు చెందిన గొప్ప గొప్ప నాయకులందరిని ఆహ్వానించారు. వారందరు భోజనం చేసిన తరువాత హుజూర్ (స) నిలబడి వారికి ఇస్లాం సందేశాన్ని అందించుటకు ప్రయత్నించారు. కాని అక్కడ ఉన్నవారందరు లేచి వెళ్ళిపోయారు. ఆ దృశ్యాన్ని చూసి హజ్రత్ అలీ రజి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకొని " ఓ నా సోదరుడా! మీరు ఏం చేశారు?. వీరందరు ప్రాపంచిక భోగభాగ్యాలకు అలవాటు పడినవారు. వారికి ముందుగా సందేశాన్ని అందించి ఆ తరువాత భోజనం వడ్డించినచో ప్రయోజనం ఉండేది కదా, చూడు ఈ రోజు ఈ అవిశ్వాసులు భోజనం చేసి వెళ్ళియారు. ఎందుకనగా వీరు తింటానికే ఉన్నారు. ఒకవేళ మీరు వారికి ముందుగా సందేశం అందించినచో వారు భోజనం కోసం రెండు గంటలైన ఎదురు చూసేవారు. ఆ తరువాత వారికి భోజనం వడ్డించినచో బాగుండేది " అని సలహా ఇచ్చారు. ఈ సలహా విన్న తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరల విందుకు ఏర్పాట్లు చేశారు. మరల బంధువులను ఆహ్వానించారు. కాని ముందుగా కొద్ది మేరకు సందేశాన్ని అందించి ఆ తరువాత భోజనాన్ని వడ్డించారు. ఆ తరువాత హుజూర్ (స) నిలబడి ఓ ప్రజలారా! నేను మీకు దేవుని వాఖ్యములను వినిపించాను. ఈ కార్యములో నాకు సహకరించుటకు, నన్ను ప్రోత్సహించుటకు మీలో ఎవరైన సిద్ధముగా ఉన్నారా? అని అడిగారు. మక్కాకు చెందిన గొప్ప గొప్ప నాయకులందరు మౌనంగానే కూర్చున్నారు. కేవలం హజ్రత్ అలీ రజియే నిలబడి " ఓ నా పిన్నాన్న కుమారుడా!, మీకు సహకరించుటకు నేను సిద్ధముగా ఉన్నాను" అని అన్నారు. వారు బాలుడని భావించి హుజూర్ (స) మరల నిలబడి " మీలో ఎవరైన నాకు సహకరించుటకు సిద్ధముగా ఉన్నారా?" అని ప్రశ్నించారు. అయినా కూడ అందరు కూర్చోనే ఉన్నారు. కాని ఆ 11 సంవత్సరాల బాలుడు మరల నిలబడి " ఓ నా పిన్నాన్న కుమారుడా! నీకు సహకరించుటకు నేను ఉన్నాను" అని సమాధానం ఇచ్చారు. ఆ తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బహుశా దేవుని దృష్టిలో ఈ 11 సంవత్సరాల బాలుడే గొప్పవాడు కావచ్చును. మిగిలిన వారందరు శక్తిసామర్థ్యంలు లేని బలహీనులు కావచ్చును, ఈ బాలుడే వివేకవంతుడు అని అర్థం చేసుకొని హజ్రత్ అలీ రజిను తమలో కలుపుకున్నారు. అలా ఆ అలీ రజియే చివరి వరకు హుజూర్ (స) కు తోడుగా ఉన్నారు. ఆ తరువాత వారు హుజూర్ (స) ఖలీఫాగా కూడ ఎన్నుకోబడ్డారు. వారు ఇస్లాం ధర్మానికి పునాదులు వేయుగా, అల్లాహ్ తాలా వారి సంతానాన్ని గొప్పగొప్ప మహోన్నులుగా తీర్చి దిద్దాడు. 12 తరాల వరకు వారిలో 12 మంది ఇమాంలు జన్మించారు." (జల్సా సాలాన ప్రారంభ ఉపన్యాసం 1955సం॥ అన్వారుల్ ఉలూమ్ సంపుటి 25, పుట 187-188).

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్హు మరొక చోట హజ్రత్ అలీ రజిను గూర్చి తెల్పుచూ ఇలా పేర్కొన్నారు:

"హజ్రత్ అలీ రజి బాల్యంలోనే విశ్వసించారు. ఇస్లాం కొరకు అనేక రకాల ఇబ్బందులను ఎదుర్కొనవలసి వస్తుందని అర్థం చేసుకొనే వారు ఇస్లాంను స్వీకరించారు." బాలుడే అయినప్పటికి త్యాగాలు చేయవలసి ఉంటుంది అని గ్రహించారు. "చివరికి ఒకవేళ ప్రాణాలను దైవ మార్గంలో అర్పించవలసి వచ్చినచో ప్రాణాలు కూడ అర్పించ వలసి ఉంటుంది అని అర్థం చేసుకున్నారు. హదీస్లలో ఈ విధముగా గలదు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ ప్రవక్తుత్వ ప్రారంభ కాలంలో ఒక విందును ఏర్పాటు చేశారు. ఆ

విందుకు అబ్దుల్ ముత్తలిబ్ వారసులందరిని ఆహ్వానించారు. తద్వారా వారికి సందేశం అందించవచ్చునని భావించారు. ఆ క్రమంలో హుజూర్ (స) అనేక మంది బంధువులు ఆ విందులో పాల్గొన్నారు. అందరు భోజనం చేసిన తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి సందేశాన్ని అందించుటకు ప్రయత్నించారు. కాని అబూ లహబ్ వారందరిని ఏదో విధముగా అక్కడి నుండి వెళ్ళిపోవునట్లు చేశాడు. అలా హుజూర్ (స) సందేశాన్ని అందించక ముందే ఎక్కడి వారు అక్కడికి వెళ్ళిపోయారు. అందుకు హుజూర్ (స) వీరు ఎలాంటి వారు?. విందు చేసిన తరువాత కూడ కనీనం ఏమి చెప్పలాను కుంటున్నాడో తెలుసుకోకుండా వెళ్ళిపోయారు అని ఆశ్చర్యపోయారు. అంతేగాని హుజూర్ (స) నిరాశ చెందలేదు. అందువలన హుజూర్ (స) హజ్రత్ అలీ రజితో మరుసటి రోజు కూడ విందుకు ఏర్పాట్లు చేయమని ఆదేశించారు. ఆలా మరల అందరిని విందుకు ఆహ్వానించడం జరిగింది. వారందరు తృప్తిగా భోజనం చేసిన తరువాత హుజూర్ (స) లేచి నిలబడి, ఇలా అన్నారు: చూడండి! అల్లాహ్ తాలా మీపై ఎంత గొప్ప ఉపకారం చేశాడు. అతడు తన ప్రవక్తను మీలో అవతరింపజేశాడు. కావున నేను మిమ్ములను దేవుని వైపు ఆహ్వానిస్తున్నాను. ఒకవేళ మీరు నన్ను విశ్వసించినచో ఈ ఇహపరలోకాల అనుగ్రహాలకు అర్హులుగా చేయబడుతారు. కావున మీలో ఎవరైన ఈ కార్యదీక్షలో నాకు సహకరించుటకు సిద్ధముగా ఉన్నారా? అని ప్రశ్నించారు. ఈ ప్రశ్నతో విందుకు వచ్చిన వారందరు మౌనం వహించారు. కాని ఒక కోణ నుండి ఒక బాలుడు లేచి నిలబడ్డాడు. ఆ బాలుడు “ చూడడానికి నేను బలహీనడినే అయినను, వయస్సులో అందరి కంటే చిన్నవాడినే అయినను నేను మీకు సహకరించెదను ” అని సమాధానం ఇచ్చాడు, ఆ బాలుడే హజ్రత్ అలీ రజి. వారు ఆ వయస్సులోనే ఇస్లాం కొరకు సహాయం అందించుటకు సిద్ధముగా ఉన్నానని ప్రకటించారు. ”

(తఫ్సీరే కబీర్, సంపుటి 7, పుట 24-25).

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రస్థానం చేయుచున్న సందర్భములో హజ్రత్ అలీ రజి చేసిన త్యాగమును గూర్చి కూడ మనకు ఆధారాలు లభిస్తున్నాయి. మక్కా నాయకులు పరస్పరం సలహా సంప్రదింపుల తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇంటిపై ఆకస్మిక దాడి చేసి హుజూర్ (స)ను బంధించడం లేదా హత్య చేయడం వంటి పన్నాగాలు సిద్ధముగా చేసుకోగా, శత్రువుల పన్నాగాల గూర్చి దైవవాణి ద్వారా అల్లాహ్ తాలా హుజూర్(స)కు తెలిపాడు. ఆ తరువాత అల్లాహ్ తాలా హుజూర్ (స)కు మదీనాకు ప్రస్థానం చేయుటకు అనుమతినిచ్చాడు. కావున హుజూర్ (స) ప్రస్థానం చేయుటకు ఏర్పాట్లు చేసుకున్నారు. ఈ క్రమంలోనే హజ్రత్ అలీ రజితో ఈ రోజు రాత్రి తమ పడుకపై పడుకొమ్మని హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించారు. హజ్రత్ అలీ రజి హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంగారి హజ్రమి దుప్పటిని కప్పుకొని హుజూర్ (స)పడుకపై పడుకున్నారు.

(అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 1, పుట 176, ఖురూజు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ....... దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990)

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కొరకు పన్నాగం రచించి అవకాశం కోసం ఎదురు చూస్తున్న శత్రువులు ప్రాత:కాలం సమయంలో హుజూర్ (స) ఇంట్లోకి ప్రవేశించారు. వారు పడుకకు సమీపంలోకి చేరగా హజ్రత్ అలీ రజి మేల్కొన్నారు. లేదా హజ్రత్ అలీ రజి సమీపంలోకి చేరుకోగానే శత్రువులు గుర్తుపట్టి మీ మిత్రుడు ఎక్కడ? అని ప్రశ్నించారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను గూర్చి అడిగి తెలుసుకున్నారు. అందుకు హజ్రత్ అలీ రజి “వారు ఎక్కడికి వెళ్ళారో నాకు తెలియదు, నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంపై పర్యవేక్షకుడిని కాదు కదా!, మీరు మక్కా నుండి వెళ్ళిపొమ్మని వారిని బలవంతం చేశారు, కావున వారు వెళ్ళిపోయారు ” అని సమాధానం ఇచ్చారు. ఆ సమాధానంతో అవిశ్వాసులు కోపగించుకున్నారు, పైపైకి వచ్చి నెట్టివేసారు, ఆపై వారిని ఖానా కాబాకు తీసుకవెళ్ళారు. కొంత సమయం వారిని అక్కడే నిలబెట్టారు, ఆ తరువాత వారిని వదిలి వేశారు. (తారీఖే తబ్రి, సంపుటి 2, పుట 256, జికర్ అల్ ఖబర్ అమా కాన మిన్ అమర నబి అల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ....... దారుల్ ఫికర్ బెహ్రూత్ 2002)

మరొక సీరత్ పుస్తకంలో ఈ విధముగా వ్రాసి యున్నది. హజ్రత్ అలీ రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశానుసారం మక్కా ప్రజల వస్తువులను వారికి అప్పగించిన తరువాత మూడవ రోజు ప్రస్థానం చేసి మదీనా చేరుకున్నారు. ఆ తరువాత వారు ఖుబాలో హుజూర్ (స)తో పాటు ఉమ్మే కుల్సుమ్ బిన్ హిదా ఇంట్లో బస చేశారు. (సీరతున్నబవియ్యత్ లి ఇబ్నే హష్షామ్, పుట 348, బాబ్ హిజ్రత్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ 2001).

ఈ ప్రస్థానంను గూర్చి సీరత్ ఖాతమున్న బియ్యీన్ (స) లో ఈ విధముగా వ్రాసి యున్నది: “రాత్రి బాగ చీకటిగా ఉన్నది. వివిధ తెగలకు చెందిన దుష్ట ఖురైష్‌లు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంను హతమార్చాలనే ఉద్దేశంతో అందరు ఏకమై హుజూర్ (స) ఇంటిని చుట్టు ముట్టారు. ప్రాత:కాల సమయంలో లేదా హుజూర్ (స) ఇంట్లో నుండి బయటికి వచ్చినప్పుడు అందరు కలసి మూకుమ్మడిగా మెరుపు దాడి చేసి హుజూర్ (స)ను హతమార్చాలని ఎదురు చూడసాగారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద కొందరు అవిశ్వాసుల సామాగ్రి భద్రపర్చబడి యుండెను. ఎందుకనగా తీవ్ర శత్రుత్వం కల్గియున్నప్పటికి అనేక మంది అవిశ్వాసులు హుజూర్ (స) న్యాసవంతుడు, సత్యవంతుడనే కారణంతో తమ సామాగ్రిని హుజూర్ (స) వద్ద దాచి పెట్టుకునేవారు. కావున హుజూర్ (స) హజ్రత్ అలీ రజికు ఎవరి వస్తువులు ఎక్కడ ఉన్నాయి? అనే విషయాన్ని తెలియజేసి, వారి సామాగ్రిని వారికి అప్పగించకుండా మక్కా నుండి బయటికి వెళ్ళకూడదని ఆదేశించారు. ఆ తరువాత హుజూర్ (స) వారితో నీవు నా పడుకపై పడుకొనుము, దేవుని దయ వలన నీకు ఏమి కాదు అని ధైర్యాన్ని కూడ ఇచ్చారు. హజ్రత్ అలీ రజి హుజూర్ (స) పడుకపై పడుకోగా, హుజూర్ (స) తమ ఎర్రని దుప్పటిని వారిపై కప్పినారు. ఆ తరువాత హుజూర్ (స) అల్లాహ్ పేరు ఉచ్చరిస్తూ ఇంట్లో నుండి బయటికి వచ్చారు. ఆ సమయంలో ముట్టడి చేసిన శత్రువులు హుజూర్ (స) ద్వారం సమీపంలోనే ఉన్నారు. కాని హుజూర్ (స) ఇంత త్వరగా ఇంట్లో నుండి బయటికి వస్తారని వారు ఊహించలేదు. కావున ఆ సమయంలో వారు కొంచం నిర్లక్ష్యంగా ఉన్నారు. ఆ సమయంలోనే హుజూర్ (స) వారిపై మట్టిని చల్లుతూ ” హుజూర్ (స) శత్రువులపై మట్టిని చల్లుతూ “వారి మధ్యలో నుండే వెళ్ళిపోయారు. కాని శత్రువులు ఆ విషయాన్ని గుర్తించలేక పోయారు. ఆ తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మౌనంగా, కాని త్వరత్వరగా మక్కా వీధులలో నుండి వెళ్ళిపోయారు. కొద్ది సమయంలోనే మక్కాకు దూరంగా వెళ్ళిపోయారు. సూర్ అనే పర్వత గుహలో శరణు పొందారు. హజ్రత్ అబూబకర్ రజితో ముందే అన్ని విషయాలు మాట్లాడుకోవడం జరిగినందున వారు కూడ మార్గ మధ్యలో కలిసారు. సూర్ అనే గుహ ఈ కారణం చేతనే ఇస్లామీయ ధర్మంలో ఒక పవిత్ర స్థానాన్ని ఏర్పర్చుకున్నది. ఆ సూర్ గుహా మక్కాకు దక్షణ దిశ వైపున గలదు. అనగా, మదీనాకు భిన్న దిశలో, మక్కా నుండి మూడు మైళ్ళ దూరంలో ఒక బంజర్ నెలపై ఉన్నటు వంటి ఎత్తైన పర్వతంపై ఈ సూర్ గుహ గలదు. దానిని చేరుకొను మార్గం కూడ చాలా కఠినముగా ఉన్నది. ” ఈ గుహా మదీనా వైపు కాకుండా భిన్న దిశలో ఉన్నది. “అక్కడికి చేరుకున్నాక హజ్రత్ అబూబకర్ రజి ముందుగా గుహాలోకి వెళ్ళి లోపలి భాగాన్ని ఊడ్చి ఉండుటకు అనుగుణముగా సిద్దం చేశారు. ఆ తరువాత హుజూర్ (స) ఆ గుహలోకి ప్రవేశించారు. మరోవైపు హుజూర్ (స) ఇంటిని ముట్టడి చేసిన ఖురైష్‌లు కొద్ది కొద్ది సమయానికి హుజూర్ (స) ఇంట్లోకి తొంగి తొంగి చూసేవారు. హజ్రత్ అలీ రజి హుజూర్ (స) పడుకపై పడుకొని ఉన్నందున వారిని చూసి నిశ్చింతగా ఉండేవారు. కాని వారు ఎదురు చూస్తున్న వ్యక్తి వారి నుండి తప్పించుకొని పారిపోయాడనే విషయం వారికి ఉదయం వేళ తెలిసింది. అప్పుడు వారు నలువైపుల పరుగెత్తడం ప్రారంభిస్తారు. మక్కా వీధులలో, అనుచరుల గృహాలలో వెదుకుతారు. అయినా ఎలాంటి ప్రయోజనం ఉండదు. ఆ కోపంలో వారు హజ్రత్ అలీ రజిను పట్టుకొని కోపగించుకున్నారు, ఒకటి రెండు సార్లు కొట్టారు కూడ. ” (సీరత్ ఖాతమున్నబీయ్యీన్ (స) హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి. ఎం.ఏ పుట 236-237).

హజ్రత్ అలీరజి త్యాగము గురించి హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్హు ఇలా తెలిపారు: “మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమ గృహము నుండి బయలు దేరుతు హజ్రత్ అలీ రజిను తమ పరుపుపై పడుకో బెట్టారు. (ఆ కాలములో మంచముల ఆచారము లేకుండెను. వాస్తవానికి ఇప్పటికి మక్కాలో మంచముల ఆచారము లేదు. కొన్ని కథనములో మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి రజిని తమ మంచముపై పడుకోబెట్టారని తప్పుడు ప్రస్తావించబడినది.)” పడుకోవడానికి పరుపునే సిద్ధము చేసుకునే వారు, అంతేగాని మంచమును ఉపయోగించే వారు కాదు. “ మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం రాత్రి వేళ అవిశ్వాసుల ప్రక్కనుండి వెళ్ళినప్పుడు వారిలో కొందరు హుజూర్ (స)ను చూశారు కూడ.

కాని ఇతను మరో వ్యక్తి అయి ఉండవచ్చునని, బహుశా హుజూర్ (స)తో భేటి అగుటకు వచ్చి ఇప్పుడు తిరిగి పోతున్నాడు కావచ్చునని వారు భావించారు. దీనికి గల కారణమేమనగా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఎంతో ధైర్యముతో బయటికి వచ్చారు. వారిలో ఎలాంటి ఆందోళన లేకుండెను. ఈ సమయములో ఇంత ధైర్యముతో బయటికి రావడానికి వారెలా సాహసించగలరు, ఇతను తప్పక మరోక వ్యక్తి అయ్యి ఉండవచ్చును, బహుశా వారితో భేటి అగుటకు వచ్చి వెళ్ళిపోవుచున్నాడని వారు భావించారు. అనంతరం హుజూర్ (స) బయటికి వెళ్ళిపోలేదు కదా అని తమ సంతృప్తి కొరకు తలుపు సందులో నుండి తొంగి చూశారు. లోపల ఒక వ్యక్తి పడుకొని ఉండడాన్ని చూచి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పడుకొనే ఉన్నారని వారు పొరపాటు పడ్డారు. కనుక వారు రాత్రంతా హుజర్ (స) ఇంటికి కాపలా కాసారు. అనుకూలమైన సమయాన్ని చూసుకొనని వారు లోపలికి ప్రవేశించారు. పడుకున్న వారి శరీరము మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం శరీరం కాదని వారికి అనుమానము కలిగినది. వారు ముఖముపై నుండి వస్త్రము లేపి చూశారు లేదా ముఖము బయటికి కనపడుతుండెను. మొత్తానికి పడుకున్న వ్యక్తి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కాదని, హజ్రత్ అలీ రజి అని వారికి తెలిసి పోయింది. అంతేగాకా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సురక్షితంగా వెళ్ళిపోయారని, వారికి విఫలము తప్ప మరేమి మిగలలేదని అర్థం చేసుకున్నారు. ”

(తఫ్సీరే కబీర్ సంపుటి 8, పుట 510).

మరో చోట హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజి. ఇలా పేర్కొన్నారు: అల్లాహ్ తఆలా హజ్రత్ అలీరజికు ఈ గొప్ప త్యాగము చేయు భాగ్యమును ప్రసాదించాడు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం రాత్రి పూట తమ ఇంటి నుండి బయలు దేరాలని సంకల్పించినప్పుడు వారు హజ్రత్ అలీ రజితో “ నువ్వు నా పరుపుపై పడుకో, ఒకవేళ అవిశ్వాసులు లోపలికి తొంగి చూచినచో ఒక వ్యక్తి పరుపుపై పడుకొని ఉండడం వారికి కనిపిస్తుంది. కావున వారు వెంబడించుటకు అటు ఇటు వెళ్ళరు” అని తెలిపారు. ఆ సమయంలో హజ్రత్ అలీ రజి “ ఓ దైవ ప్రవక్త! ఇంటి చుట్టు ఖురైష్‌లోని ముఖ్య యువకులు తమ చేతులలో ఖడ్గము పట్టుకొని నిలబడి వున్నారు, మీరు బయటికి వెళ్ళిపోయారని వారికి తెలిసినప్పుడు వారు నాపై దాడి చేసి నన్ను హతమారుస్తారు కదా” అని భయాన్ని ప్రదర్శించలేదు. వారు అనగా హజ్రత్ అలీ రజి కేవలం ఎంతో సంతృప్తితో మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పరుపుపై పడుకున్నారు. అప్పుడు హుజూర్ (స) తమ దుప్పటిని హజ్రత్ అలీ రజిపై కప్పినారు. తెల్లవారుతున్న సమయంలో ఖురైష్‌లు లోనికి వెళ్ళి చూడగా హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పరుపుపై హజ్రత్ అలీ రజి హుజూర్ (స) బదులుగా పడుకొని వున్నారనే తెలిసింది. అప్పుడు వారు తమ అపజయాన్ని చూసి దంతాలు కొరుకున్నారు. ఆపై వారు హజ్రత్ అలీ రజిను పట్టుకొని కొట్టారు, తిట్టారు. కాని దాని వలన ఏమి ప్రయోజనం. దేవుని ఆకాంక్ష నెరవేరింది. హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సురక్షితముగా మక్కా నుండి బయటికి వెళ్ళి పోయారు. ఈ విశ్వాసము వలన తనకు ఏమి లభించుననే విషయం అప్పుడు హజ్రత్ అలీ రజికు ఏమి తెలుసు?. కాని వారు చేసిన ఈ త్యాగము వలన కేవలం హజ్రత్ అలీరజి మాత్రమే గౌరము పొందడం గాకా హజ్రత్ అలీ రజి సంతానము కూడ గౌరవము పొందునని అల్లాహ్ తఆలాకు తెలిసి వుండెను. అనంతరం హజ్రత్ అలీ రజిపై అల్లాహ్ తఆలా పంపిన మొదటి శుభము ఏమిటనగా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంనకు అల్లుడు అయ్యే సత్కారము హజ్రత్ అలీ రజికు లభించినది. అల్లాహ్ తఆలా వారికి అందించిన రెండవ శుభము ఏమిటనగా అల్లాహ్ తాలా వారి పట్ల హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హృదయములో అగాధ ప్రేమను నింపాడు. అందుకే హుజూర్ (స) వారిని పదే పదే ప్రశంసించేవారు.

(తఫ్సీరే కబీర్ సంపుటి 7, పుట 25)

మొత్తానికి ఈ ఒక్క సంఘటననే నేను అనేక రకాలుగా ప్రస్తావించాను. వాస్తవానికి సంఘటన ఒకటే. కాని వివిధ కోణములలో నేను దానిని ప్రస్తావించినప్పుడు, దాని వివరణ, విశ్లేషణలో కొన్ని క్రొత్త క్రొత్త విషయములు తెలిసిపోతాయి. లేదా నూతన పద్ధతిలో ప్రస్తావించబడుతాయి. తద్వారా అనేక కోణములు తెలిసిపోతాయి లేదా ఆ వ్యక్తి అనగా అనుచరుని, ఇక్కడ హజ్రత్ అలీ రజి విషయములో హజ్రత్ అలీ రజి వ్యక్తిత్వం విభిన్న కోణములు తెలిసి పోయాయి. ప్రతి అనుచరునితో హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు వున్న సంబంధము కూడ తెలుస్తుంది. కొన్ని సందర్భములలో ఒకే ఆధారమును అనేక చోట్ల ప్రస్తావించబడుతుంది. ఎందుకనగా వాటి ప్రస్తావన విధానం ఒక్కొక్క విధముగా ఉంటుంది. ఇచట కూడ హజ్రత్ అలీ రజి వివిధ విశిష్టతలు మనకు తెలుస్తున్నాయి. మొత్తానికి హజ్రత్ అలీ రజి ప్రస్తావన కొనసాగుచున్నది. మిగిలిన విషయములను తర్వాత ప్రస్తావించెదను. ఇన్ షాఅల్లాహ్.

ఇప్పుడు కొందరు మృతుల గురించి ప్రస్తావించెదను. వీరి అంత్యక్రియ ప్రార్థన కూడ చదివింతును. వీరిలో మొదటి వ్యక్తి డా॥ తాహిర్ మహ్మూద్ గారు అమరులు. వీరు తారిఖ్ మహ్మూద్ ముఢ్ బలూచాం, జిల్లా నన్కానా గారి కుమారులు. అహ్మదియ్యత్ వ్యతిరేకులు వీరిని 20 నవంబర్ 2020వ తేదీన జుమా నమాజ్ చదివిన తర్వాత అనగా గత జుమా రోజు ఫైరింగ్ చేసి అమరులుగా మార్చారు. ఇన్నాలిల్లాహి వఇన్నా ఇలైహి రాజివూన్.

వివరముల ప్రకారము అమరులైన మృతులు తమ తండ్రి తారిఖ్ మహ్మూద్ గారు, ఇతర కుటుంబ సభ్యులతో కలిసి 20 నవంబర్ తేదీన జుమా నమాజ్ సలుపుటకు తమ పెద్దనాన్న గౌ॥ ముహమ్మద్ హాఫీజ్ గారి గృహములో గుమికూడిరి. జుమా నమాజ్ చదివిన తర్వాత సుమారు ఒకటిన్నరకు తమ ఇంటికి తిరిగి వెళ్ళుటకు బయటికి రాగా వీధిలో వున్నటువంటి మహద్ పేరు గల 16 సంవత్సరముల నవయువకుడు పిస్తోల్ ధరించి వుండెను. అతడు ఫైరింగ్ చేసెను. ఫైరింగ్ వలన డా॥ తాహిర్ మహ్మూద్ గారు సంఘటన స్థలంలోనే మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వఇన్నా ఇలైహి రాజివూన్. అమరుని వయసు 31 సం॥లు వుండెను. ఈ దాడిలో అమరుని తండ్రి తారిఖ్ మహ్మూద్ గారు వయసు 55 సం॥లు ఆర్థిక కార్యదర్శి, జమాఅత్ మాజీ అధ్యక్షులు తలకు గోళీ తగిలినందున తీవ్ర గాయాలపాలైరి. ఇప్పటికి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అమరుని పెద్దనాన్న గౌ॥ సయీద్ అహ్మద్ మఖ్సూద్ గారు వయసు 60 సం॥లు సదర్ జమాఅత్, గౌ॥ తయ్యబ్ మహ్మూద్ గారు జయీమ్ ఖుద్దాముల్ అహ్మదియ్య వయసు 26 సం॥లు ఫైరింగ్ వలన గాయాల పాలైరి. వీరు కొంత సమయము వరకు ఆసుపత్రిలో చికిత్స పొందినారు. వీరు కోలుకున్నారు. కాని తండ్రి గారు చాలా గాయాలపాలైనారు. దాడికి పాల్పడిన వ్యక్తి రెండు రౌండ్లు ఫైర్ చేసిన తర్వాత మూడవ రౌండ్ లోడ్ చేస్తుండగా పట్టుబడ్డాడు. ఇప్పుడు శత్రుత్వమునకు వారక్కడ క్రొత్త పద్ధతిని మొదలు పెట్టారు. వారు చిన్న వయస్కులైన బాలురను రెచ్చగొడుతున్నారు. వారిచే దాడులు చేయిస్తున్నారు. తద్వారా న్యాయస్థానములలో వీరు ఇంకా యవ్వన దశకు చేరుకోలేదని అనవచ్చును, ఇలా శిక్ష తక్కువ పడును లేదా శిక్ష పడకుండా క్షమించబడును. ఇప్పుడు వారు విభిన్న పద్ధతులను అవలంభిస్తున్నారు. కాని పై నుండి మాకెలాంటి అభ్యంతరము లేదు, ఎటువంటి కఠినత్వమునకు పాల్పడడం లేదు, ఏ విధంగాను అక్రమంగా హింసించడం లేదని అంటున్నారు. మరో ప్రక్క అహ్మదీయులు ప్రాణాలు కోల్పోతున్నారు. కొందరు ప్రభుత్వ అధికారులు బలవంతంగా వాజ్యములు వేస్తున్నారు. ఏదిఏమైనప్పటికి అల్లాహ్ తఆలా వీరికి తెలివి తేటలు ప్రసాదించుగాక! లేనిచో అల్లాహ్ స్వయంగా వీరిని శిక్షించుగాక! మృతుని వంశములో అహ్మదియ్యద్ వీరి దాద గౌ॥ హకీమ్ ముహమ్మద్ ఇబ్రాహీమ్ గారి ద్వారా వచ్చినది. వారు తమ ఇతర కుటుంబ సభ్యులతో కలిసి 13 సం॥ల వయసులో ద్వితీయ ఖిలాఫత్ కాలములో బైఅత్ చేశారు. అమరులైన మృతులు ఇస్లామీయ కళాశాల లాహొర్ నుండి ఎఫ్.ఎస్.సి.చేశారు. అనంతరం 2013వ సం॥లో మాస్కో రూస్‌లో ఎమ్.బి.బి.ఎస్ పట్టా పొందారు. ప్రస్తుతం వీరు పి.ఎమ్.సి పరీక్షకు సిద్ధమగుతుండిరి. ఫజ్లె ఉమర్ ఆసుపత్రిలో కూడ పని చేశారు. అమరులైన మృతులు అనేక విశిష్టతలు కలిగి వుండిరి. ఖిలాఫత్ పట్ల అమిత ప్రేమ కలిగి వుండిరి. జమాఅత్ పదవిదారులు, కేంద్ర అతిథులను చాలా గౌరవించేవారు. జమాఅత్ ద్వారా వారికి ఏదైనా పని చేయాలని ఆదేశించినప్పుడు వారు తక్షణమే హజరయ్యేవారు. ఖాయిద్ ఖుద్దాముల్ అహ్మదియ్యగా కూడ సేవలందించు అనుగ్రహము పొందారు. అనేక సార్లు రోగులను స్వయంగా తమ వాహనము ద్వారా ఆసుపత్రులకు చేర్చారు. ప్రజా సేవలో ఎల్లప్పుడు వీరు ముందుండేవారు. వీరికి జమాఅతేతరులతో కూడ సత్సంబంధములు వుండెను. చాలా మంది సత్యస్వభావికులు వచ్చి ఈ ఘటన గురించి విచారము వ్యక్తపర్చారు. ఈ కుటుంబము చాలా సుదీర్ఘ కాలము నుండి తీవ్ర వ్యతిరేక పరిస్థితులను ఎదుర్కొనుచుండెను. 1974 సం॥లో కూడ అమరుని దాదా గారి దుకాణమును దహనం చేసిరి. వీరి తండ్రి తారిఖ్ మహ్మూద్ గారిని 2006వ సం॥లో వ్యతిరేకులు తీవ్రంగా గాయపర్చిరి. కొన్ని రోజుల క్రితం కీ॥ శే॥ అమరుని తండ్రి గారు వీధి నుండి వెళ్తుండగా అహ్మదియ్యత్‌నకు

బద్ధ శత్రువైన ఒక వ్యక్తి వారిపై ఉమ్మి వేసెను. వీరి పట్ల ఇటువంటి దుష్కృత్యాలకు వారు ఎల్లప్పుడు పాల్పడుతుండిరి. కాని వీరు అక్కడ నిలకడగా వుంటుండిరి. సదాఖత్ అహ్మద్ ముబల్లిఘ్ సేంట్ పేట్రస్ బర్గ్ రష్యా గారిట్లు వ్రాసిరి. వీరి విద్యాభ్యాస జీవితములోని అధిక భాగము తాతారిస్తాన్ అనగా రష్యాలో గడిపిన అనంతరం సఫలమైన వైద్యులుగా పాకిస్తాన్ తిరిగి చేరుకున్నారు. డా॥ మహ్మూద్ గారు విద్యాభ్యాస కాలములో జమాఅత్‌తో వినమ్రపూర్వక సంబంధము కొనసాగించిరి. జుమా నమాజ్‌తో పాటు చందాల చెల్లింపులలో కూడ ఎల్లప్పుడు ముందుండేవారు. వారి వసతి గృహము మిషన్ హౌజ్ నుండి చాలా దూరములో వున్నను జమాఅత్ కార్యక్రమాలలో ఎంతో ఉత్సాహముతో తప్పకుండా హాజరయ్యేవారు. ప్రతిభావంతులైన వైద్య విద్యార్థులలో వారు పరిగణించబడేవారు. వారు ఆంగ్ల భాషలోనే చదువుకున్నను స్వంత ఇష్టము, కష్టముతో రష్యన్ భాష కూడ చాలా చక్కగా నేర్చుకొనిరి. కాజాన్ వసతి గృహములో నివాసముండేవారు. తాను అహ్మదీ అని అక్కడ అందరికి చెప్పివుండిరి. కావున వారికి వ్యతిరేకత సైతం ఎదురయ్యేది. ఎందుకనగా అక్కడ పాకిస్తానీ విద్యార్థులు కూడ వుండిరి. వారు జమాఅత్ పట్ల తీవ్ర వ్యతిరేకత ప్రకటించేవారు. అయినను వారికి అవకాశము లభించినప్పుడల్లా సందేశము అందించేవారు.

వీరింకా ఇట్లు తెలిపిరి. నేను పాకిస్తాన్‌కు వచ్చినప్పుడు వారు నాకు కలిసిరి. అప్పుడు ఇట్లు తెలిపిరి. ముఘ్‌బలూచాన్‌లో వారు తీవ్ర వ్యతిరేకత ఎదుర్కొంటున్నారు. కావున వారు రబ్వాకు నివాసము మార్చుకోవాలని ఆలోచిస్తుండిరి. రబ్వాలో వారు గృహము కూడ కొనుగోలు చేసిరి.

ఫరీదా బరాగీమూఫ్ కాజాన్ తాతారిస్తాన్ రష్యన్ అహ్మదీయులు. వారిట్లు తెలిపిరి. డా॥ గారు ఎంతో త్వరగా రష్యన్ భాష నేర్చుకున్నారు. చాలా ఆనంద స్వభావము, సత్యస్వభావము కలిగి వుండిరి. వారి చిరునవ్వుతో కాంతి ప్రకాశిస్తుండేది.

మృతుని వెనుక తండ్రి తారిఖ్ మహ్మూద్‌తో పాటు తల్లి షమీమ్ అఖ్తర్ గారు, సోదరుడు ఖాసిమ్ మహ్మూద్ గారు జర్మనీలో వుంటున్నారు. సోదరి ఫాయిజహ్ మహ్మూద్ భర్త నసీర్ అహ్మద్ గారు జర్మనీలో వుంటున్నారు. వీరు వీరికి జ్ఞాపకార్థంగా వున్నారు. కీ॥ శే॥ అమరుని స్థాయి అంతస్థులను అల్లాహ్ పెంచుగాక! జన్నతుల్ ఫిర్దౌస్‌లో ఉన్నత స్థాయి ప్రసాదించు గాక! క్షతగాత్రులకు ఆరోగ్యము ప్రసాదించుగాక! త్వరగా సంపూర్ణ స్వస్థత కల్పించుగాక! ఈ క్షతగాత్రులను, తమ శుభములు, కరుణలతో సత్కరించుగాక! ఇంకా ఇతర బంధు మిత్రులను కూడ అన్ని రకాల ఇబ్బందుల నుండి రక్షించుగాక!

మరో జనాజ గౌ॥ జమాలుద్దీన్ మహ్మూద్ సీరాలియోన్ జాతీయ జనరల్ కార్యదర్శి గారిది. 3 నవంబర్ తేదీన అకస్మాత్తుగా గుండె నిప్పి వలన మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వఇన్నా ఇలైహి రాజివూన్. మృతులు గత 16 సం॥ల నుండి జనరల్ కార్యదర్శిగా సేవలందిస్తుండిరి. అల్లాహ్ తఆలా కృపానుసారము వసియ్యత్ చేసి వుండిరి. సయీదుర్రహ్మాన్ గారు మిష్నరి ఇంచార్జి ఇట్లు వ్రాసిరి. వీరు చాలా విశిష్టతలు కలిగి వుండిరి. వారిలో వున్నటువంటి ఒక ముఖ్యమైన ప్రత్యేకత ఏమిటనగా ప్రపంచవ్యాప్తముగా వున్నటువంటి అహ్మదీయులను ఒకే జాతిగా మార్చి ఒకే వంశముగా చేయుటకు ఆచరణాత్మకంగా ప్రయత్నించేవారు. చాలా వివేకము, వినమ్రతతో పని చేసేవారు. సుమారు రెండు వేల మంది వారి జనాజ నమాజ్, సమాధి కార్యక్రమములో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇద్దరు ప్రభుత్వ మంత్రులు, చీఫ్ ఆఫ్ ఆర్మి స్టాఫ్ సీరిలియోన్‌తో పాటు వివిధ పార్లమెంట్ పేరామౌంట్లు, చీఫ్లు, పాతిక ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ముబారక్ తాహిర్ సెక్రటరి నుస్రత్ జహాఁ గారిట్లు వ్రాసిరి. మృతులు ఎంతో వినమ్రులు, ఉత్సాహభరితులు, మనస వాచా జమాఅత్ సేవలందించేవారు. చాలా సుదీర్ఘ కాలము నుండి జనరల్ సెక్రటరీగా సేవలందించు అనుగ్రహము పొందుతున్నారు. అహ్మదియ్య ప్రింటింగ్ ప్రెస్ సీరాలియోన్‌కు ఉప మేనేజర్‌గా కూడ వుండిరి. మృతులు ఘానాకు చెందినవారు. వారి తండ్రి ఇబ్రాహీమ్ కోజో మహ్మూద్ గారిని హజ్రత్ మౌలానా నజీర్ అహ్మద్ ముబష్షిర్ గారు విద్యా మైదానములో సేవలందించుటకు సీరాలియోన్ పంపి వుండిరి. ఈ ముబారక్ తాహిర్ గారిట్లు వ్రాశారు. 13 సం॥ల వరకు జమాల్ గారు నా వద్ద రోకోపూర్‌లో వుండిరి. వారి తండ్రి వారిని విద్య కొరకు వదిలి పెట్టిరి. మృతులు ఆరంభము నుండే ధార్మికులుగా వుండిరి. సామూహిక నమాజులు, ఇతర జమాఅత్ సేవలలో చాలా ముందుండేవారు. రోకోపూర్ ఖుద్దామ్‌తో కలిసి ప్రచారము, ధార్మిక సందేశము అందించుటలో పాల్గొనేవారు.

ఉస్మాన్ తాలి ఇంచార్జి రఖీమ్ ప్రెస్ సిరాలియోన్ గారిట్లు వ్రాసిరి. జమాలుద్దీన్ మహ్మూద్ గారు నాకంటే ముందు అక్కడ చాలా సుదీర్ఘ కాలము వరకు ఇంచార్జిగా సేవలందించిరి. నేను వారితో 12 సం॥లు గడిపినాను. ఇంత కాలములో నేను వారి కంటే చిన్న వయస్కుడనని, అనుభవరహితుడనని ఎన్నడు వారు అభిప్రాయపడలేదు. సదా గౌరవముతో వ్యవహరించేవారు. నాతో ఇట్లనేవారు. మీరు ముబల్లిఘ్, మిమ్ములను ఖలీఫతుల్ మసీహ్ నియమించారు. నాకు విధేయత వహించని ఏ సందర్భము ఎన్నడు ఎదురు కాలేదు. విధేయత, వినయము వారిలో ఎంత వరకు నిండి వుండెననగా వారికి ఎప్పుడు ఏ విషయము చెప్పినను వెంటనే పని మొదలు పెట్టేవారు. సాధ్యమైనంత వరకు దానిని పూర్తి చేయుటకు ప్రయత్నించేవారు. వారింకా ఇట్లు తెలిపిరి. ఈ కాలములో నేను వారితో చాలా విషయములు నేర్చుకున్నాను. ప్రతి రోజు క్రమం తప్పకుండా తహజ్జుద్ నమాజ్ సలుపేవారు. సామూహికంగా నమాజ్ చదువుటలో నిర్లక్ష్యము చేసేవారు కాదు. ఇతరులు ఆశించే విధంగా నమాజ్ కూడ చాలా శ్రద్ధతో చదివేవారు. చాలా దుఃఖము, వినయము, రోధిస్తు నమాజ్ చదివేవారు. ఖిలాఫత్ పట్ల చాలా ప్రేమ కలిగి వుండిరి. ప్రతి ఖుత్బా జుమాను ఎంతో మర్యాదతో కూర్చొని వినేవారు.

ఇంకా వారిట్లు వ్రాసిరి. సిరాలియోన్ సాంప్రదాయము ప్రకారము జమాల్ గారు అనేక మంది పిల్లలను తమ గృహములో వుంచుకొనిరి. తమ నుండి స్వంత ఖర్చులు చేసి వారిని చదవించేవారు. వారిలోని చాలా మంది ఇప్పుడు మంచి ఉద్యోగము చేస్తున్నారు. ఆ విద్యార్థులు వారిని ఎంతో గౌరవ, మర్యాదలతో స్మరించుకుంటారు.

నవీద్ ఖమర్ మురబ్బి గారిట్లు వ్రాసిరి. జమాఅత్ ఉద్యమాలలో చాలా ఉత్సాహముతో పాల్గొనేవారు. తమ తల్లిదండ్రులతో పాటు ఇతర పెద్దల పేర్లతో కూడ తహ్‌రీకె జదీద్, వఖ్ఫె జదీద్ చందాలలో అధిక త్యాగము చేసేవారు. ఎప్పుడైనా తమ మాతృ గ్రామము రోకోపూర్ వచ్చినప్పుడు చాలా నిమగ్నముగా వున్నను నిర్ణీత సమయములో మస్జిద్‌నకు చేరుకునేవారు. సాధారణంగా మగ్రిబ్, ఇషాకు మధ్య వున్న సమయములో సభ్యులకు జమాఅత్ బోధనలు తెలిపేవారు. ప్రత్యేకంగా అహ్మదియ్యా ఖిలాఫత్ ప్రాముఖ్యత, శుభములు, దానితో కలిసి వుండు అంశము గురించి చాలా అద్భుత రీతిలో చెప్పేవారు. అందరితో వారెంతో ప్రేమానురాగాలతో వ్యవహరించేవారు. వారి మరణ వార్త వినగానే స్వంత వారు, బయటి వారందరు దుఃఖసాగరములో మునిగి పోయారు. ఇందువల్లనే వారి అంత్యక్రియ ప్రార్థనలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చుట్టు ప్రక్కల ప్రజలే కాక సుదూర ప్రాంతముల నుండి ప్రయాణము చేసి ప్రజలు హాజరైనారు.

మృతునికి ఇద్దరు భార్యలుండిరి. మొదటి భార్యతో విడిపోయారు. కాని సంతానము వారితోనే కలిగినది. వారితో ఇద్దరు కుమార్తెలు, ఇద్దరు కుమారులున్నారు. ఒక కుమారుని వివాహమైనది. ఒక కుమార్తె ఆస్ట్రేలియాలో వున్నారు. ఇతరులు ఘానాలోనే వున్నారు. అనగా ఇద్దరు ఘానాలోనే చదువుతున్నారు. ఒకరు సీరాలియోన్‌లో వున్నారు. రెండవ భార్యతో వారికి సంతానము కలుగలేదు. అల్లాహ్ తఆలా మృతునితో క్షమాగుణము, కరుణతో వ్యవహరించుగాక! స్థాయి అంతస్తులను పెంచుగాక! వారి పిల్లలు కూడ వారి


| ఇమామ్ వాఖ్యములు | "ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసా దించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344) |
| --- | --- |

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*



| ఇమామ్ వాఖ్యములు | "ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసా దించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344) |
| --- | --- |



దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

పుణ్యములను కొనసాగించుటకు అల్లాహ్ తఆలా వారిని అనుగ్రహించుగాక!

మరో జనాజ అమ్తుస్సలాం గారిది. వీరు కీ॥ శే॥ చౌధ్రి సలాహుద్దీన్ మాజీ నాజిర్ జాయిదాద్, ముషీరె ఖానూనీ రబ్వా గారి సతీమణి. 19 అక్టోబర్ తేదీన మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వఇన్నా ఇలైహి రాజివూన్. వీరి భర్త చౌధ్రి సలాహుద్దీన్ గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనుచరులు హజ్రత్ చౌధ్రి అబ్దుల్లాహ్ ఖాన్ గారు, హజ్రత్ హమ్న బిబి గారి మనుమలు. వీరి దాదా, దాదీ ఇద్దరు అనుచరులే. వారి కుమారులు నయీముద్దీన్ గారిట్లు వ్రాశారు. నా జీవితములో చెరగని ముద్ర వేసిన మా తల్లి గారి విషయములలో ఒకటి ఏమనగా తల్లి గారు మా నమాజుల గురించి చాలా శ్రద్ధ వహించేవారు. ఈ విషయములో వారు చలా కఠినంగా వ్యవహరించేవారు. చాలా శ్రద్ధతో వరుసగా ఇటువైపు వారు మాకు సూచించేవారు. మా గృహము వాస్తవంగా ఒక విద్యార్థి వసతి గృహము వలె వుండెను. మా బంధువులు చాలా మంది విద్యాభ్యాసం కొరకు మా ఇంట్లో నివాసముండేవారు. వారు చాలా సంవత్సరముల వరకు నివాసముండేవారు. పెద్ద తరగతుల విద్యార్థుల కొరకు ఉపాధ్యాయులను కూడ నియమించేవారు. నన్ను ఎంతగానో ప్రభావితం చేసిన రెండవ గుణము ఏమనగా ఇంట్లో నివాసముంటున్న సభ్యుల కొరకు సాధ్యమైనంత వరకు విశ్రాంతి, సుఖము తో పాటు అవసరమున్న వస్తువులను సమకూర్చుట. ఎప్పుడైనా పని మనిషి సెలవు తీసుకున్నచో అందరి బట్టలు అనగా తమ పిల్లలతో పాటు ఇతరుల బట్టలు వుతుకుటలో వారెలాంటి సంకోచానికి గురయ్యేవారు కాదు. మా తల్లిగారి, తండ్రి గారి తరపున బంధువులు అధికంగా రబ్వా వచ్చి పోయేవారు. కీ॥ శే॥ తండ్రి గారు జమాఅత్ పనుల వలన తరచుగా రబ్వా నుండి బయటికి వేళ్ళేవారు. అయినను తల్లిగా అతిథులకు మర్యాదలు చేయుటలో ఎలాంటి తగ్గుదల రానిచ్చేవారు కాదు. నేను పెద్ద కుమారుణ్ణి అయినందున అతిథులకు సరియైన మర్యాదలు చేస్తున్నానా లేదా అని నాపై ప్రత్యేక నిఘా వుంచేవారు. ఇంకా ఇట్లు తెలిపిరి. మా ముని నానమ్మ, నానమ్మ, అమ్మమ్మ అధికంగా చాలా కాలము వరకు మా వద్దనే వుండేవారు. మేము అల్లాహ్ తఆలా కృపానుసారము ఆరుగురం సోదరులము, సోదరీమణులము. అధిక సంఖ్యలో వంశములోని పిల్లలు విద్యాభ్యాసం కొరకు మా వద్ద నివాసముండేవారు. కాని ఈ పరిస్థితులను ఎదుర్కొంటు ఈ ముగ్గురి పెద్దలకు వారు సంవత్సరముల కొద్ది ఉత్తమ రీతిలో సేవలందించేవారు. జల్సా సాలానా సందర్భములో నిస్సందేహంగా 80, 90 అతిథులు వుండేవారు. వారి నివాసము, ఆహారము కొరకు ఇంటి ఆవరణలో టెంట్ వేసేవారము. పరుపులు గ్రామము నుండి వచ్చేవి. ఏర్పాట్లన్ని తండ్రి గారు, తల్లి గారు ఇద్దరు కలిసి ఎంతో ఆప్యాయత, ఆనందముతో, విశాల హృదయముతో చేసేవారు. ప్రతి బంధువు నిస్సంకోచంగా వారి ప్రేమ, ఆతిథ్యమును వ్యక్తపరిచేవారు. వారి సోదరుని కుమారుడు ఒకడు ఇట్లు వ్రాసిరి. నేను వారి గృహములో వుంటూ చదువుకున్నాను. కాని ఏనాడు ఉదయం రొట్టె మాకు సాయంత్రం ఇవ్వ లేదు. లేదా రాత్రి రొట్టె ఉదయం ఇవ్వలేదు. ఉదయం అల్పహారం సందర్భమున ఎల్లప్పుడు మాకు తాజా పరాఠతో పాటు పెరుగు అందించేవారు. ఇంత ఆసక్తితో ఇతరుల పిల్లల పట్ల శ్రద్ధ వహించేవారు. అనగా అక్కడ వుండి చదువుకున్న పిల్లల పట్ల. వాస్తవానికి వారి స్వంత పిల్లలు కూడ చాలా మంది వుండిరి. జమాఅత్ ఖలీఫాల పట్ల సాటిలేని అభిమానము, విధేయత కలిగి వుండిరి. ఈ గొప్ప గౌరవనీయ వ్యక్తుల వలన మా నరాలలో కూడ ఇటువంటి ప్రేమపూర్వక ఆలోచనలు, భావనలు నాటుకున్నవి. వారి కోడలు నబీలా నయీమ్ గారిట్లు వ్రాసిరి. ఆమె చాలా విశిష్టతలు కలిగి వుండిరి. నమాజులను క్రమం తప్పకుండా సలుపేవారు. పవిత్ర ఖుర్ఆన్ పఠించేవారు. తహజ్జుద్ నమాజ్ చదివేవారు. చాలా సహనము, కృతజ్ఞత భావము కలిగి వుండిరి. ఎంత క్లిష్టమైన పరిస్థితి ఎదురైనను ఎన్నడు ఫిర్యాదు చేయలేదు. అల్లాహ్ తఆలా అభీష్టము మేరకు సంతృప్తి కలిగి వుండిరి. పేదల పెన్నిధి. ఎవరిని బాధించేవారు కాదు. సదా వారికి సహాయము చేయుటకు సిద్ధముగా వుండేవారు. కీ॥శే॥ ఖిలాఫత్ విధేయతలో, విశ్వసనీయతలో ముందు వరుసలో వుండేవారు. అల్లాహ్ తఆలా వారి సంతానము, పిల్లలను వారి విశిష్టతలకు వారసులుగా చేయుగాక! మృతురాలితో క్షమాగుణము, కరుణతో వ్యవహరిస్తు స్థాయి అంతస్థులను పెంచుగాక!

మరో అంత్యక్రియ ప్రార్థన గౌ॥ మన్సూరహ్ బుష్రా గారిది. వీరు డా॥ లతీఫ్ ఖురైషి గారి తల్లి. నవంబర్ 6వ తేదీన 97 సం॥ల వయసులో మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వఇన్నా ఇలైహి రాజివూన్. వీరు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనుచరుల సంతానము. హజ్రత్ మున్షి ఫయాజ్ అలీ కపూర్థల్వీ గారి నవాసీ (మనుమరాలు). ఇలాగే హజ్రత్ షేఖ్ అబ్దుర్రషీద్ గారి పోతీ (మనుమరాలు). ఇద్దరు అనుచరులే. బాల్యములో హజ్రత్ అమ్మాజాన్ రజియల్లాహు తఆలా అన్హా గారితో సమీప సంబంధముండెను. మృతురాలు జ్ఞాపక శక్తి తగ్గినను చివరి సమయము వరకు నమాజ్ చదవడం మరచి పోలేదు. ఖుత్బా జుమా ఎమ్.టి.ఏ.లో క్రమం తప్పకుండా వినేవారు. వాస్తవానికి చాలా విశ్వసనీయ మహిళ. అల్లాహ్ తఆలా కృపానుసారము వీరు వసియ్యత్ చేసిరి. ఇంతకు ముందు నేను చెప్పినట్లు వీరు లతీఫ్ ఖురైషీ గారి తల్లి. కొద్ది రోజుల క్రితం ఖురైషి గారు, వారి సతీమణి షౌకత్ గోహర్ గారు కూడ మృతి చెందారు. వీరిద్దరు అనగా డా॥ గారు, వారి సతీమణి బ్రతికి వున్నంత వరకు వీరికి చాలా సేవలు చేశారు. సారాంశమేమనగా వీరు బ్రతికి వుండగానే వారిద్దరు మృతి చెందారు.

వారి మనుమరాలు ఇస్మత్ మిర్జా గారిట్లు వ్రాసిరి. నా దాది స్వచ్ఛమైన విశ్వాసురాలు, అహ్మదియ్యత్, ఖిలాఫత్ వీరాభిమానురాలు. వారి కంటే ఎక్కువ ప్రార్థన చేసేవారిని, పవిత్ర ఖుర్ఆన్ పట్ల విశ్వాసము, అభిమానము వున్నవారిని నేను చూడలేదు. మౌనము, సాదా మనస్కురాలు. అల్లాహ్ తఆలా మృతురాలితో క్షమాగుణము, కరుణతో వ్యవహరించుగాక! స్థాయి అంతస్థులను పెంచుగాక! జుమా తర్వాత వీరందరి అంత్యక్రియ ప్రార్థన చదివింతును. ఇన్షా అల్లాహ్.

--- ఖుత్బా సానియా ---

(2వ పేజి తరువాత)

ఒక గొప్ప అద్భుతముగా నమ్మి విశ్వాసం తీసుకొచ్చారు. ఇందుకు సాక్ష్యములు కూడ పవిత్ర ఖుర్ఆన్‌లో అనేక చోట్ల గలవు. వారిలో కఠినత్వ రహిత ప్రజలు ఏదో కారణంతో విశ్వసించకున్నను వారు కూడ సంభ్రమాశ్చర్యంలో మునిగి ఇదొక గొప్ప మహిమ గల గ్రంథమని, దీనికి పోటియే లేదని అంగీకరించారు....... నేడు ఇంతటి మహాద్భుతమైన ఈ గ్రంథ విధానంపై ఎలాంటి వారు ఆరోపణలు చేయుచున్నారనగా, వారిలో ఒకరికి అరబి భాషలో రెండు వరసలు కూడ తప్పులు దొర్లకుండా, స్పష్టముగా వ్రాసే అవగాహన కూడ లేదు. ఒకవేళ ఏ అరబ్బునితోనైన మాట్లాడవలసి వచ్చినచో అతడు ముక్కలు ముక్కలుగా, ప్రాస రహితముగా, తప్పులతో మాట్లాడుతాడు. ఒకవేళ ఎవరికైన అనుమానం ఉన్నచో పరీక్షించి చూసుకోవచ్చును....... మరల ఈ క్రింది విషయంలో వివేక వంతులు చాలా ఎక్కువగా ఆలోచించాలి. అదేమనగా, ఒక గ్రంథము స్వయముగా ఒక భాషా పాండిత్యం గలవారిపై అవతరించినప్పుడు, దాని సంపూర్ణ భావజాలం, ప్రాస విషయంలో భాషా పండితులే గాకుండా సబఅ మెఅల్లుఖాత్ కవుల వంటి వారు కూడ ఏకీభవిస్తూ ప్రసంశించినప్పుడు ఇంత గొప్ప ఆమోధయోగ్యమైన వాక్యములపై ఒక అజ్ఞాని, అవగాహన రహితుడు, తడిపొడి పదాలు పలుకేవాడు , లిఖిత విధానమే తెలియని, అరబి విజ్ఞాన వ్యాకరణము పరిచయము లేని ఒక వ్యక్తి, ఒక సాధారణ అరబ్బునితో సరిగా మాట్లాడే సామర్థ్యం లేని వ్యక్తి వ్యతిరేకించినచో ఆరోపణ అవుతుందా?. తమ శక్తి సామర్థ్యంను మించి మాట్లాడేవారు ఒక విధముగా స్వయముగా తమ అవివేకమును ప్రదర్శించువారు అవుతారు. భాషా పండితుల సాక్ష్యానికి వ్యతిరేకముగా, గొప్ప గొప్ప కవుల ఏకాభిప్రాయానికి భిన్నముగా లోపాలు ఎత్తి చూపడం నిజానికి తన అవివేకాన్ని, కుంచితత్వాన్ని చూపడమే అనబడుతుంది.

(రాబోవు సంచికలో చదువుము).

| ఇమామ్ వాక్యములు | "ముస్లిములు పవిత్ర ఖుర్ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సాదించరు" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379) |
|---|---|

SUFI AHMAD Sb. Jama'at Ahmadiyya Penugonda,
Dist: West Godawari (Andhra Pradesh)

**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలవు).**

**(12వ పేజీ తరువాత చదువుము).**

అల్బానియాకు చెందిన మరొక మిత్రులు ముహర్రమ్ క్లేపా గారు తమ మనోభావాలను ఈ విధముగా వ్యక్త పరిచారు:

నేను మొదటి సారిగా జల్సాలో పాల్గొన్నాను. జల్సా ఏర్పాట్లు అసాధారణముగా ఉన్నవి. ఓ ఖలీఫతుల్ ముస్లిమీన్! ఈ భవదీయుడు తన కుమారుడు, కోడలుతో కలసి ఈ జల్సాలో పాల్గొనడంను ఒక గౌరవంగా భావిస్తున్నాడు. ఈ భవదీయుడు తన కుటుంబ సభ్యులందరి తరుపున హుజూర్ సన్నిధిలో స్వచ్ఛమైన సద్భావన గల మనస్సుతో సలాంలు తెల్పుచున్నాడు. మీరు చాలా కార్యదీక్షతలో ఉంటారనే విషయం నాకు తెలుసు. కాని హుజూర్ సమయం తీసుకొని ఒకసారి అల్బానియాకు రావాలని మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నాను.

మరల వారు ఇలా తెలిపారు: ఇక్కడికి వచ్చిన తరువాత నా ఆలోచనలే మారిపోయాయి. నేను చాలా సంతోషముగా ఉన్నాను. ఇంతకు ముందు నేను అల్బానీయా జల్సాలో కూడ పాల్గొన్నాను. కాని ఇక్కడికి వచ్చిన తరువాతనే నేను మనస్ఫూర్తిగా జమాఅత్‌ను స్వీకరించాను.

అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ " అల్లాహ్ తాలా మీ మనోభావాలను ఎల్లప్పుడు సజీవంగా ఉ ంచునుగాకా!" అని వారి కొరకు దుఆ చేస్తూ మరల ఇలా అన్నారు: మీరు అల్బానీయాకు రమ్మని ఆహ్వానిస్తున్నారు కాని ముందుగా అక్కడ 100 నుండి 200ల వరకు జమాఅత్ సభ్యులను తయారు చేయండి.

మరొక మహిళ లిండితా కోనస్త్రారు సాహేబా గారు తమ అభిప్రాయాలను ఈ విధముగా తెలిపారు: జల్సా ఏర్పాట్లు అన్ని విధాలుగా పరిపూర్ణ స్థాయిలో గలవు. ఎక్కడ ఎలాంటి లోపాలు కనిపించలేదు. నేను పురుషుల మరియు స్త్రీల సభా ప్రాంగణాలలోకి వెళ్ళి చూశాను. అన్ని చోట్ల అన్ని రకాల ఏర్పాట్లన్నియు ఉత్తమముగా ఉన్నాయి.

మరొక మిత్రులు ఏర్విన్ క్లేపా గారు తన భార్యతో కలసి జల్సాలో పాల్గొన్నారు. వీరు ఇరువురు న్యాయవృత్తికి చెందిన వారు. వారి శ్రీమతి జల్సాలో పాల్గొనడానికి ముందు బైఅత్ చేయలేదు. కాని అల్ హందులిల్లాహ్ జల్సాలో పాల్గొన్న తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్‌తో భేటి సమయంలో వారు అహ్మదియ్యత్‌ను స్వీకరిస్తున్నట్లు ప్రకటించారు. ఆ సమయంలో వారు తమ అభిప్రాయాలను ఈ విధముగా వ్యక్తపరిచారు: జల్సాలో పాల్గొనడం అద్భుత ఆనందాన్ని ఇచ్చింది. ఎంతో స్వచ్ఛతతో, ప్రేమాభిమానాలతో నిస్వార్థముగా సేవకులు చూపించిన ప్రేమానురాగాలు మనస్సుపై అసాధారణ ప్రభావాన్ని చూపాయి.

వీరు అప్పటి వరకు ఇంకా బైఅత్ చేయలేదని వారిని గూర్చి హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ కు తెలిసినప్పుడు హుజూర్ వారితో " ఒక న్యాయవాదిని మెప్పించుటకు బలమైన ఆధారాలు కావలెయును. కావున మీ భర్త గారు మీకు బలమైన ఆధారాలతో మిమ్ములను మెప్పించవలసి ఉంటుంది. భర్త ఆధారాలు చాలా బలంగా ఉండాలి. అందుకు వారు హుజూర్‌తో ఇలా అన్నారు: నా భర్త నాకు అహ్మదియ్యత్‌ను గూర్చి ప్రచారం చేశారు. చాలా కాలం క్రితమే నేను అహ్మదియ్యత్‌ను మనస్సులో స్వీకరించాను. ఇక్కడికి వచ్చాక చాలా ప్రభావితులరాలినయ్యాను. కావున ఈ రోజు నేను పూర్తి స్థాయిలో సంపూర్ణ నమ్మకంతో మనస్ఫూర్తిగా అహ్మదీయురాలిని అని ప్రకటిస్తూ అహ్మదియ్య జమాఅత్‌లో చేరుతున్నాను. ఈ ప్రకటన చేయు సమయంలో వారు రోధించుచున్నారు.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ వారి భర్తను ఉద్దేశిస్తూ ఇలా అన్నారు: ఒక కేసును వాదించినందుకు మీకు వచ్చే ఆధాయంలో 10వ వంతు నగదును మీ భార్య అహ్మదియ్యత్‌ను స్వీకరించిన సంతోషంలో మీ భార్యకు బహుమానముగా అందించుము.

మరొక మిత్రులు ఇలా తమ అభిప్రాయాన్ని వ్యక్త పరిచారు: నేను టీచర్‌ను. జల్సాలో పాల్గొనుటకు మొదటి సారిగా వచ్చాను. ఇక్కడి ఆతిథ్యం, స్వచ్ఛత స్వాభిమానాలు నా మనస్సును జయించాయి. నేను నా జీవితంలో మొదటి సారి ఇలాంటి భావోద్వేగాలకు గురైనాను. ఇన్షా అల్లాహ్ వచ్చే సంవత్సరం కూడ నేను నా మరి కొందరి మిత్రులతో కలసి జల్సాలో పాల్గొనుటకు వస్తాను.


మరొక మిత్రులు ఇబ్రాహీం తరోషిలా గారు కూడ హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ తో సమావేశ సందర్భములో అహ్మదియ్య జమాఅత్‌లో చేరుతున్నట్లు ప్రకటన చేశారు. ఈ సందర్భముగా వారు తమ అభిప్రాయాన్ని ఈ విధముగా వ్యక్త పరిచారు: నాకు చాలా కాలం క్రితమే జమాఅత్‌ను గూర్చిన పరిచయం ఏర్పడింది. కావున జమాఅత్ కార్యక్రమాలలో పాల్గొనేవాడిని. కాని నేను ఎన్నడు కూడ బైఅత్ చేయలేదు. ఈ నిర్ణయం తీసుకోవడంలో నేను చాలా ఆలస్యం చేశాను. కాని ఇప్పుడు కూడ నా వద్ద సమయం ఉన్నది. కావున నేను ఈ రోజు పూర్తి నమ్మకంతో అహ్మదియ్య జమాఅత్‌లో చేరుతున్నట్లుగా ప్రకటిస్తున్నాను. అంతేగాక వీరు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ సన్నిధిలో దుఆకు అభ్యర్థన చేస్తూ ఇలా విన్నవించుకున్నారు: అల్లాహ్ తాలా నన్ను స్వచ్ఛమైన , ఆచారణాత్మకమైన అహ్మదీయుడిగా తీర్చిదిద్దుగాకా!, జల్సా సాలాన జర్మనీ సమయంలో సేవలందిస్తూ త్యాగస్ఫూర్తిని ప్రదర్శించిన అహ్మదీయుల వలే నన్ను కూడ మార్చుగాకా!, అహ్మదియ్యత్ ప్రవేశపెట్టుచున్న ఇస్లాంయే నిస్సందేహముగా స్వచ్ఛమైన, సత్యమైన ఇస్లాం. అహ్మదియ్య జమాఅత్ చూపుతున్న సత్యనిదర్శనములు అన్ని విధాలుగా విజయవంతమైనవి, ఈ అహ్మదియ్యత్ కూడ సత్యమైనది. ఈ జల్సా పరిసర ప్రాంతంలో నేను ఒక అసాధారణమైన ఆధ్యాత్మిక అనుభూతిని పొందాను. ఇక్కడ సేవలు అందిస్తున్న అహ్మదీయుల వలే నేను కూడ ఒక స్వచ్ఛమైన అహ్మదీయుడిగా పరివర్తనం చెందుతానని నమ్ముచున్నాను. ఇక్కడ అందరు స్వచ్ఛందముగా సేవలు అందించడంను నేను చూశాను. అహ్మదీ యువకులలో ఉన్నటు వంటి ఈ ఓర్పు, ఉత్సాహం, పట్టుదల, సంపూర్ణ విధేయత వంటివన్ని అహ్మదియ్య జమాఅత్ సత్యమైనదనుటకు బలాన్ని చేకూర్చుతుంది.

అల్బానియా బృందంలో పాల్గొన్న మరొక మిత్రులు హతీమ్ నాకో గారు తన భార్యతో జల్సాలో పాల్గొన్నారు. ఈ క్రమంలో వారు జల్సాను గూర్చి తమ అభిప్రాయాన్ని ఈ విధముగా వ్యక్తపరిచారు: నేను జల్సాలో పాల్గొనడానికి ముందు వరకు ఇక్కడ ఎలాంటి కార్యక్రమము నిర్వహిస్తున్నారో నాకు అర్థం కాలేదు. కాని ఇక్కడికి వచ్చిన తరువాత నాకు చాలా సంతోషం కల్గింది. ఇక్కడి వారు ఉత్తమ గుణగణాలతో ఆతిథ్యం అందిస్తున్నారు, వారి ఈ మంచి వ్యవహారము ను చూసు భాగ్యం నాకు లభించినది. వచ్చే సంవత్సరం కూడ నేను నా ఇతర మిత్రులతో కలసి మరల ఆధ్యాత్మిక భరితమైన జల్సాలో పాల్గొనాలనే ఆకాంక్ష నాలో కల్గుతుంది.

మరొక మహిళ సభ్యురాలు మివోజా కోక్లాజ్ గారు తమ అభిప్రాయాన్ని ఈ విధముగా వ్యక్త పరిచారు: జల్సాలో పాల్గొనడానికి ముందు ఈ జల్సాలు ఎలా నిర్వహిస్తారు అనే విషయం నాకు అర్థమయ్యేది కాదు. కాని ఇక్కడికి వచ్చిన తరువాత జల్సాలో పాల్గొన్న తరువాత అహ్మదియ్య జమాఅత్ ద్వారా ప్రేమాభిమానాలు, ఆప్యాయత అనురాగాలు, ఆతిథ్యపు అసాధారణ ఉదాహరణలను చూసే అవకాశం లభించాయి. జల్సా కోసం ఏర్పాటు చేసిన ఏర్పాట్లు అన్నియు అన్ని విధాలుగా పరిపూర్ణముగా ఆదర్శ వంతముగా ఉన్నాయి.

(రాబోవు సంచికలో చదవండి).



EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly **BADAR** Qadian బదర్ వార పత్రిక ਖਾਦੀਆਂ

Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516

POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 6. Thursday, 14 JAN 2021 Issue No. 02.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

## సయ్యదినా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి జర్మన్ పర్యటణలు: (మే, జూన్ 2015).

గత సంచిక తరువాత: (జూన్ 8, 2015 సోమవారము )

మరల గౌ॥ వాల్డిస్ స్టేనిన్స్ గారు ఈ విధముగా విన్నవించుకున్నారు: మా లటివియాలో దేశంలో అనేక విశ్వవిద్యాలయాలు ఉన్నాయి. అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ వారిని " విద్యా పరంగా యుఎన్ఐసిఈఎఫ్ మీకు సహకరిస్తుందా?" అని అడిగారు. అందుకు వారు ఆ సంస్థ తనకు నచ్చిన పరిశోధనలకే సహకరిస్తుంటుంది. మాది స్వతంత్ర దేశమే అయినను ఆచరణ విషయంలోకి వచ్చినచో మేము యురోపియన్ అధికారుల చేతులో బానిసలమే. ఈ పరిస్థితి నుండి మా దేశాన్ని బయటికి తీసుక రావడానికి నేను చాలా వరకు ప్రయత్నిస్తున్నాను.

అతని విన్నపంపై హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ ఈ సలహాను ఇచ్చారు: మీ దేశానికి సేవ చేయండి, మీ దేశాన్ని విద్యా రంగంలో ముందుగా తీసుకవచ్చి ఇలాంటి పరిస్థితుల నుండి బయటికి తీసుకరండి. ఖడ్గాల ద్వారా కాదు.

వారి శ్రీమతి ఇలా విన్నవించుకున్నారు: ఆమే కూడ డిప్లమెటిక్ సర్వీస్ చేయుచున్నది. పైగా వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి పుస్తకం జీసెస్ ఇన్ ఇండియాను చదివారు. పైగా ఆ మహిళ కూడ హజ్రత్ ఏసుక్రీస్తూ కూడ మరణించినాడని విశ్వసిస్తున్నారు.

ఈ భేటి కార్యక్రమము 7గంటల 55 నిమిషాలకు ముగిసిపోయింది. ఆ తరువాత బృంద సభ్యులు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్‌తో కలసి గ్రూపు ఫోటో తీయించుకున్నారు.

రష్యా నుండి వచ్చిన అతిథుల బృందం హుజూర్ అన్వర్ అయ్యద హుల్లాహు తాలాతో భేటి:

ఆ తరువాత కార్యక్రమము మేరకు రష్యా నుండి వచ్చినటు వంటి బృంద సభ్యులు హుజూర్ అన్వర్‌తో భేటి అయ్యారు. హుజూర్ అన్వర్ బృంద సభ్యుల స్థితిగతులను తెలుసుకున్నారు.

మాస్కో నుండి ఘస్సాన్ గారు తన భార్య మరియు కుమారుడైన అబ్దుల్లాహ్ ఖియాత్‌తో పాటు జల్సా సాలాన జర్మనీలో పాల్గొన్నారు. అదే విధముగా కజాన్ (తాతారుస్తాన్) నుండి గౌ॥గుల్నార్ గారు కూడ జల్సాలో పాల్గొన్నారు.

అబ్దుల్లాహ్ ఖైత్ గారు ఈ విధముగా విన్నవించుకున్నారు: నేను ప్రస్తుతం హోలెండ్‌కు చెందిన ఒక విశ్వవిద్యాలయంలో విద్యను అభ్యసిస్తున్నాను. ఆర్కెటిక్ ఇంజనీయర్‌ను అవుచున్నాను. వీటికి తోడుగా ఆంగ్ల మరియు డచ్ భాషలను నేర్చుకుంటున్నాను. నిన్ననే నాకు బైఅత్ చేయు భాగ్యము లభించినది.

వీరి తండ్రి ఘస్సాన్ ఖైత్ గారు ఇలా విన్నవించుకున్నారు: మాస్కోలో జమాఅత్ సెంటర్ ఉన్నది. ప్రస్తుతం అది ఒక ప్లాట్‌లో ఉన్నది. ఆ ప్రాంతానికి ప్రజలు రాలేక పోవుచున్నారు. కావున ఇకపై ఒక విశాలమైన పెద్దదైన ప్రాంతంను మనం కొనుగోలు చేసినచో బాగుంటుంది.

అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు వారికి కొన్ని వ్యవస్థాగతమైన సూచనలు ఇచ్చారు: మీరు తిరిగి వెళ్ళిన తరువాత పూర్తి స్థాయిలో సమీక్ష జరిపించండి. అన్ని విధాలుగా అనువైన ప్రాంతాన్ని ఎంచుకోండి. అధిక ధరలో గాకుండా చూసుకోండి. నగరము నుండి బయట తీసుకోండి. మీరు వెళ్ళిన తరువాత పూర్తి స్థాయిలో సమీక్ష జరిపించండి, సాధ్యా అసాధ్యాలను మరియు చట్టపరమైన చర్యలను అన్నింటిని పరిగణలోకి తీసుకోండి. మీరు ఎక్కడ తీసుకోవాలనుకున్న ముందుగా ప్రధాన రహదారిని దృష్టియందుంచుకోండి, ప్రజా రవాణ సౌకర్యానికి అందుబాటులో ఉండునట్లు చూసుకోండి. ప్రజలు సులువుగా ఆ ప్రాంతానికి చేరుకునే విధముగా ఉండాలి. మంచినీళ్ళు, కరెంట్, ఫోన్ వంటి ప్రధాన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయా లేవా చూసుకోగలరు. అదే విధముగా భవనం నిర్మించడం ప్రయోజనకరమా? లేకా నిర్మించబడిన భవనాన్ని కొనుగోలు చేయడం ప్రయోజనకరమా? చూడండి.

అందుకు వారు ఈ విధముగా విన్నవించుకున్నారు: యూక్రేయిన్ సమస్య పరిష్కారం కానంత వరకు ఆయా ప్రాంతాల విలువలు రోజు రోజుకు తగ్గిపోతుంటాయి. యూక్రేయిన్ విషయంలో అమెరికా మరియు రష్యాల మధ్య ఒప్పందం కుదిరినచో మరల విలువలు పెరుగుతాయి. అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ మీరు నిజం చెప్పారు అని అన్నారు.

కాజాన్ (తాతారుస్తాన్) నుండి విచ్చేసిన మహిళ అతిథురాలు గుల్నారా గారు ఇలా విన్నవించుకున్నారు: నేను 2007లో బైఅత్ చేశాను. ఈ మహిళ ముందుగా కాజాన్ ముబల్లిఘ్ గారి సలాంను హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్‌కు తెలియజేశారు. ఆపై వారి కుటుంబ సభ్యుల కొరకు దుఆకు అభ్యర్థించారు. ఆపై వారు " ఇక్కడి పరిస్థితులు చాలా బాగున్నాయి. నాకు చాలా ఆనందాన్నిచ్చాయి" అని తెలిపారు.

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం రష్యాలో జమాఅత్ ఇసుక వలే వ్యాపిస్తుందని చేసిన భవిష్యవాణి చేశారు. కావున అందుకు కదళికలు ప్రారంభమైనట్లు నాకు అనిపిస్తుంది. జమాఅత్ వ్యాప్తిచెందు సమయం ప్రారంభమైనది. ఆకాశంలో అహ్మదియ్యత్ యొక్క నక్షత్రము తమ పనులు ప్రారంభించాయి.

మరల వారు పదే పదే జల్సాలో పాల్గొనాలని నా మనస్సు ఉవ్విళు ్ళ ఊరుతుందని విన్నవించుకోగా, అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ తప్పకుండా రండి, పదే పదే రండి, యుకే జల్సా సాలానాలో కూడ పాల్గొనండి అని వారిని ప్రోత్సహించారు.

రష్యన్ బృంద సభ్యులు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్‌తో 8 గంటల 15 నిమిషాల వరకు భేటి కొనసాగింది. చివరికి బృంద సభ్యులు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్‌తో ఫోటో దిగే భాగ్యమును పొందారు. హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ బృంద సభ్యులకు పెన్నులను బహుమానంగా ఇచ్చారు.

అల్బానియా నుండి వచ్చిన బృందంతో హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ భేటి:

తరువాత కార్యక్రమమును అనుసరించి అల్బానియా దేశం నుండి వచ్చిన బృంద సభ్యులు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్‌తో భేటి అయ్యే భాగ్యమును పొందారు.

ఈ సంవత్సరము జల్సా సాలాన జర్మనీలో అల్బానీయా దేశం నుండి 16 మంది సభ్యులతో కూడిన ఒక బృందం వచ్చినది. వారిలో ఏడుగురు మహిళలు, ఒక బాలుడు కూడ ఉన్నారు.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ బృంద సభ్యులను పరిచయం చేసుకొని వారి పరిస్థితులను గూర్చి తెలుసుకున్నారు.

బృంద సభ్యులలో ఒకరు తన గురించి ఈ విధముగా పరిచయం చేసుకున్నారు: తాను టీచర్‌గా కొనసాగుచున్నాను. మొదటి సారిగా జల్సాలో పాల్గొంటున్నాను. ఇక్కడ ఇలాంటి కార్యక్రమును నిర్వహిస్తున్నట్లు నేను అంచానా వేయలేక పోయాను. ఇక్కడ ఇంత పెద్ద సంఖ్యలో ఇంత పటిష్ట శాంతియుత వ్యవస్థను చూసి ఆశ్చర్యపోతున్నాను. ఇంత పెద్ద సంఖ్యలో ప్రజలు ఏకమైనచో తగాదలు పెట్టుకుంటారు. కాని నేను మాత్రం ఇక్కడ ఎవరు కూడ ఎలాంటి తగాదలు పెట్టుకోవడంను చూడలేదు. నేను పురుషుల ప్రాంగణంలోకి వెళ్ళి చూశాను. మహిళ ప్రాంగణంలోకి వెళ్ళి చూశాను. ఎక్కడ కూడ తగాదలు కనిపించలేదు. నేను నా కూతురు ఇద్దరం ప్రభావితులం అయినాము.

**(11వ పేజిలో చదువుము).**

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz